


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 24-06-2023 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 47 సంచిక : 235 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## అర్హులందరికీ
# జగనన్న సురక్షతో లబ్ధి

**– 'జగనన్న సురక్ష' రాష్ట్రవ్యాప్త కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి**



గుంటూరు, విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** రేషన్ కార్డులు, పెన్షన్ల కోసమే గతంలో ఉద్యమాలు జరిగేవని.. అలాంటిది తాము ఎలాంటి వివక్ష లేకుండా పౌర సేవలు అందించగలుగుతున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు. అయితే.. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలనే సదుద్దేశంతోనే జగనన్న సురక్ష తీసుకొచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఎక్కడా లంచాలకు తావు లేకుండా పారదర్శకంగా సేవలు అందిస్తున్నాం. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ సేలు అర్హులందరికీ అందాలి.

వివిధ కారణాలతో మిగిలిన లబ్ధిదారులకు మంచి చేయడమే జగనన్న సురక్ష తీసుకొచ్చాం. అర్హత ఉండి కూడా.. చిన్నచిన్న కారణాల వల్ల మిగిలిపోయిన వాళ్లకు లబ్ధి చేకూరుస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

"నవరత్నాల ద్వారా రూ.2 లక్షల 16వేల కోట్లు అందించాం. నేరుగా బటన్ నొక్కి అక్కాచెల్లెమ్మల ఖాతాల్లో నగదు జమ చేశాం. పేదవాడికి మంచి జరగాలన్నదే ప్రభుత్వ సంకల్పం. పేదల పట్ల ప్రేమ చూపిస్తు న్న ఏకైక ప్రభుత్వం మనదే. లంచాలకు తావులేకుండా 600 రకాల పౌర సేవలు అందిస్తున్నాం. ఈ నాలుగేళ్లలో గ్రామస్వరాజ్యం తీసుకొచ్చాం. అవినీతి రహిత పాలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు సీఎం జగన్ స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 15,004

తరువాయి 2లో..

# భారత్‌లో వివక్షకు తావే లేదు



**ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ : భారత్‌లో మైనారిటీలపై వివక్ష లేదని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు బైడెన్‌లు సంయుక్తంగా మీడియా సమావేశానికి హాజరయ్యారు. భారత్‌లో మైనారిటీలపై వివక్ష కొనసాగుతోందని, ప్రశ్నించినవారి గొంతుకలను అణిచివేసేందుకు యత్నిస్తుందన్న ప్రశ్నకు స్పందిస్తూ.. భారత్‌లో మైనారిటీలపై వివక్ష లేనేలేదని నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. మైనారిటీ హక్కులను మెరుగుపరచడానికి, వాక్‌స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారన్న ప్రశ్నకు ప్రధాని సమాధానమివ్వకుండా దాటవేశారు.

మైనారిటీలపై వివక్ష వ్యాఖ్యలపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ.. భారత్, అమెరికాల డిఎన్‌ఎలోనే ప్రజాస్వామ్యం ఉందని అమెరికా అధ్యక్షుడు బైడెన్ వ్యాఖ్యలను ఉటంకించారు. "ప్రజాస్వామ్యం మన ఆత్మలో ఉంది. ప్రజాస్వామ్యం మన రక్తంలోనే ఉందని, మనం ప్రజాస్వామ్య దేశంలో జీవిస్తున్నాం.

మన పూర్వీకులు ప్రవేశపెట్టిన ఈ భావనను... మన రాజ్యాంగంలో పొందుపరిచాం. భారతదేశం ప్రజాస్వామ్యయుతంగానే నడుస్తోంది. మావన విలువలు, మానవ హక్కులను కాపాడకపోతే ప్రజాస్వామ్యమే లేదు. కులం, మతం, లింగ భేదం లేకుండా దేశ ప్రజలకు ప్రజాస్వామ్యం అందించగలమని మేము ఎప్పుడో నిరూపించాము. భారత్‌లో వివక్షకు తావేలేదు" అని ప్రధాని పేర్కొన్నారు.

"అందుకే సబ్ కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ నినాదంతో ముందుకు సాగుతున్నాం, ఇవే మన దేశం విశ్వసించే ఆధార సూత్రం. కులం, మతం, వయస్సు, బౌగోళిక తేడాలు లేకుండా ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పిస్తోంది" అని అన్నారు.

# విజిలెన్స్ దాడులు..

**పక్కింటిపై రూ.2 కోట్లు విసిరిన ఉన్నతాధికారి**

భువనేశ్వర్: ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అధికారుల సోదాల భయంతో ఓ ఉన్నతాధికారి పెద్దమొత్తంలో నోట్ల కట్టలను బాక్సుల్లో పెట్టి పక్కింటిపై

తరువాయి 2లో..



# మీ అంకిత భావమే.. నా విజయాలకు కారణం

**భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**



వార్త 4లో

# చిరుత దాడి..

## చిన్నారి కౌశిక్‌ను పరామర్శించిన వైవీ సుబ్బారెడ్డి



వార్త 8లో

## పాట్నా మీటింగ్ సక్సెస్.. మోదీని గద్దె దించేందుకు
# విపక్షాల వ్యూహాలు

*బిహార్ రాజధాని పాట్నాలో నిర్వహించిన ప్రతిపక్షాల ఐక్యత సమావేశం ముగిసింది. దేశంలో ఉన్న 17 పార్టీల నేతలు ఈ భేటీకి హాజరయ్యారు. శుక్రవారం ఉదయం 11 గంటల 30 నిమిషాలకు ప్రారంభమైన సమావేశం మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు పూర్తయింది.*

వార్త 4లో

## టీటీడీ పరిపాలన పూర్తి
# పారదర్శకంగా నడుస్తోంది

**శ్రీ వాణి ట్రస్టు ద్వారా రూ. 861 కోట్ల నిధులు.. శ్వేతపత్రం విడుదల**



తిరుమల: శ్రీ వేంకటేశ్వర ఆలయ నిర్మాణ ట్రస్టుకు (శ్రీవాణి ట్రస్ట్) భక్తులు అందించిన విరాళాలపై టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి శుక్రవారం శ్వేతపత్రం విడుదల చేశారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం ఈవో ధర్మారెడ్డితో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ.. టీటీడీ బోర్డు తీర్మానం నం.388 ప్రకారం సనాతన హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా పురాతన దేవాలయాల పునరుద్ధరణ, కొత్త ఆలయాలు, చిన్న ఆలయాల, భజనమందిరాలు నిర్మాణానికి తోడ్పాటును అందించే ప్రధాన లక్ష్యంతో 2018 ఆగస్టు 28న శ్రీవాణి ట్రస్టు ఏర్పాట్కెయిందని తెలిపారు. 2019 సెప్టెంబర్ 23న బోర్డు తీర్మానం 23 ప్రకారం శ్రీవాణికి రూ.10,000/- విరాళం ఇచ్చిన దాతలకు ఒకసారి వీఐపీ బ్రేక్ దర్శనం కల్పించాలని టీటీడీ నిర్ణయించిందన్నారు. అప్పటినుండి ట్రస్టు వాస్తవ కార్యాచరణ ప్రారంభమైందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత్స్యకార

తరువాయి 2లో..

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను
# ప్రోత్సహించాలి

**ఎంఎస్‌ఎంఈల క్లైములను త్వరగా పరిష్కరించాలి.**

**జిల్లాలో 9 క్లెయిములకు రూ.58,69,702 /- ప్రోత్సాహం..**

**– ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశంలో పేర్కొన్న జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున**



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** జిల్లాలో ఎంఎస్‌ఎంఈల క్లైములను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున సూచించారు. శుక్రవారం ఉదయం ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ (డీఐఈపీసీ)

తరువాయి 2లో..

## అరాచకం ఆగాలి..
# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలి : పవన్ కల్యాణ్

పి.గన్నవరం: హలో ఏపీ.. బైబై వైసీపీ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళుతూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ పదో రోజు వారాహి యాత్ర కొనసాగిస్తున్నారు. కోనసీమ జిల్లా అమలాపురంలో జనసేన నియోజకవర్గ నేతలతో పవన్ సమావేశమయ్యారు. ఆ తర్వాత రోడ్ షో నిర్వహించారు. బండారులంక మీదుగా అంబాజీపేట చౌరస్తాకు చేరుకుని అక్కడ ఉన్న ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం పి.గన్నవరం చేరుకుని అభిమానులను ఉద్దేశించి మాట్లాడారు. "ఒకటే లక్ష్యం. అరాచకం ఆగాలి.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలి. జనం బాగుపడాలంటే జగన్ పోవాలి" అని ఈ సందర్భంగా పవన్ అన్నారు.



# తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీని అమ్మాలని చూస్తే సహించేది లేదు



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడాన్ని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. గత ఎన్నికల పాదయాత్ర సందర్భంగా ఇప్పుడున్న సిఎం జగన్మోహన్‌రెడ్డి, స్థానిక మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌లు అనకాపల్లి సభలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీని ఆధునీకరించి తెరిపిస్తామని వాగ్దానం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అవుతున్నా నేటికీ అతీగతి లేదు. తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీకి ఎంతో చరిత్ర కలిగినది. సుమారు 12వేల మంది రైతుల పెట్టుబడితో ఏర్పడిరది. నేడు ఈ ఫ్యాక్టరీ సుమారు 300 కోట్లు రూపాయలు విలువ చేసే ఆస్తులు కలిగి వుంది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వాల్యూయేషన్ కమిటీ ఏర్పాటు చేసి అమ్మకానికి పెట్టడమంటే రైతులను మోసం చేయడమే. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న వైఖరిపట్ల రైతులు, కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

రైతులతో మహాజన సభ నిర్వహించకుండా, వారి అభిప్రాయాలు తీసుకోకుండా ఏకపక్షంగా వాల్యూయేషన్‌కి ఇవ్వడం ఎంత వరకు సమంజసం. రైతుల పెట్టుబడితో ఏర్పడిన సహకార ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వం ఎలా అమ్ముతుంది? ఈ ఫ్యాక్టరీలో పనిచేసే 350 మంది కార్మికుల యొక్క భవిష్యత్ ఏమిటి? విడిపోయిన జిల్లాలో సహకార చెక్కర ఫ్యాక్టరీలు చాలా కీలకమైనవి. వాటిని పరిరక్షించాల్సింది పోయి అమ్మకానికి పెట్టడమంటే రైతులను, కార్మికులను, జిల్లా ప్రజలకు ద్రోహం చేయడమే. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పున:పరిశీలన చేసి చెక్కర ఫ్యాక్టరీలను ఆధునీకరించి తెరిపించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. లేనియేడల ప్రజాగ్రహానికి గురికాక తప్పదని సిపిఎం హెచ్చరిస్తోంది.

## "టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం" లో 13 పిర్యాదులు...



విశాఖపట్నం, జూన్-23:- జివిఎంసి పరిధిలో ఎనిమిది జోన్లలో ఉన్న పట్టణ ప్రణాళిక విభాగంలో పిర్యాదులు అధికంగా వస్తున్న నేపధ్యంలో జివిఎంసి కమీషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ టౌన్ ప్లానింగ్ పిర్యాదుల కోసం ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా "టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం" కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడంలో భాగంగా అధికంగా పట్టణ ప్రణాళిక విభాగపు ఆధ్వర్యంలో పట్టణ ప్రణాళిక అధికారి సునీత ఆధ్వర్యంలో "టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం" కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ ప్రణాళిక అధికారి మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో 3వ జోన్ కు (01), 5వ జోన్ కు (06), 6వ జోన్ కు (03), 8వ జోన్ కు (03) ఫిర్యాదులు అందాయని తెలిపారు. అందిన ఫిర్యాదులను కమిషనర్ సూచనల మేరకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నటువంటి ఎనిమిది జోన్లలో ఎలాంటి అనధికార నిర్మాణాలు జరుగుతున్నా, నిబంధనలు ఉల్లంఘించి భవనాలు నిర్మించినా, భవన నిర్మాణ వ్యర్థాలపై, టౌన్ ప్లానింగ్ విభాగంపై ఎలాంటి పిర్యాదుల గురించి తెలియజేయాలన్నా, జివిఎంసిలో ఉన్న టోల్ ఫ్రీ ఫోన్ నంబర్: 180042500009కు ఫోన్ చేసి నేరుగా తమ సమస్యను తెలియజేయవచ్చు మరియు జివిఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "వాట్సాప్ నంబర్: 8187897569"కు వారి యొక్క మొబైల్ నుండి తమ పిర్యాదులను పూర్తి వివరములతో అనగా పేరు, డోర్ నెంబర్, వార్డ్ నెంబర్, చిరునామా మరియు సమస్య యొక్క వివరములను వాట్సాప్ పంపిన యెడల వాటిని సంబందిత జోన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ ద్వారా పై అధికారులకు నివేదించి, ఆ సమస్య పై సత్వర చర్యలు చేపడతామని తెలిపారు.

# విజిలెన్స్ దాడులు..

విసిరేయడం గమనార్హం. ఇది గుర్తించిన అధికారులు.. దాదాపు రూ.2 కోట్లకుపైగా విలువైన నగదును స్వాధీనం చేసుకున్నారు. ఒడిశా లో ఇది చోటుచేసుకుంది. ఇక్కడి నబరంగ్‌పుర్ జిల్లా అదనపు సబ్ కలెక్టర్ ప్రశాంతకుమార్ రౌత్‌పై ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. విజిలెన్స్ అధికారులు శుక్రవారం తెల్లవారుజామునే రంగంలోకి దిగారు. భువనేశ్వర్‌లోని ఆయన ఇంట్లో సోదాలు మొదలుపెట్టారు. దీంతో ఆయన.. ఆరు బాక్సుల్లో నగదు నింపి, పక్కింటి టెర్రస్‌పై విసిరేశారు. ఇది గుర్తించిన అధికారులు ఆ డబ్బాలను స్వాధీనం చేసుకున్నారు. 'ఆ అధికారి ఇటీవల రూ.2000 నోట్లను రూ.500 నోట్ల కింద మార్పిడి చేయించారు. వాటిని దాచి పెట్టిన ఆరు బాక్సులను సీజ్ చేశాం. ఇక్కడ రూ.2.25 కోట్ల నగదు పట్టుబడింది' అని ఓ సీనియర్ విజిలెన్స్ అధికారి వెల్లడించారు. మరో తొమ్మిది ప్రాంతాల్లోనూ ఏకకాలంలో దాడులు చేపట్టారు. ఈ క్రమంలోనే నబరంగ్‌పుర్‌లోనూ మరో రూ.77 లక్షలు పట్టుబడ్డాయి. మొత్తంగా రూ.3 కోట్లకు పైగా స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. జిల్లాలో మైనింగ్ మాఫియాకు సహకరిస్తూ రౌత్ పెద్దమొత్తంలో అక్రమాస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. 2018లో సుందర్‌గఢ్ జిల్లాలో బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా ఉన్న సమయంలో లంచం కేసులో ఒకసారి అరెస్ట్ అయ్యారు.

# నిషేధిత ప్లాస్టిక్ కలిగి ఉంటే చర్యలు తప్పవు

### ప్లాస్టిక్ పై స్పెషల్ డ్రైవ్ కొనసాగిస్తాం
### జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** నిషేధిత ప్లాస్టిక్ కలిగి ఉంటే చర్యలు తప్పవని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గురువారం ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు జివిఎంసి ఉన్నతాధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిషేధిత ప్లాస్టిక్ నిర్మూలనకు దాడులు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రత్యేక బృందం తనిఖీలలో 6337 దుకాణాలపై 843 కేజీల నిషేధిత ప్లాస్టిక్ తో పాటు ఆయా దుకాణాల నుండి 2 లక్షల 21 వేల రూపాయలు అపరాధ రుసుం వసూలు చేయడం జరిగిందని, అలాగే ఎన్ఫోర్స్మెంట్ బృందం నగరంలో 33 దుకాణాల నుండి 224 కేజీల నిషేధిత ప్లాస్టిక్ తో పాటు 57,800 రూపాయలను వసూలు చేశారని కమిషనర్ తెలిపారు. నగర పర్యావరణ పరిరక్షణ దృష్టిలో పెట్టుకొని నిషేధిత ప్లాస్టిక్ ను వినియోగించరాదని, భావితరాల వారికి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అపరాధ రుసుం వసూలు చేయడమే ముఖ్యం కాదని నగర పరిశుభ్రతకే ప్రాధాన్యత ఇస్తున్నామని అందుకు అందరూ తోడ్పాటు అందించాలని కోరారు. నిషేధిత ప్లాస్టిక్ పై అవగాహన కల్పిస్తున్నప్పటికీ పెడచెవిని పెట్టిన వినియోగదారులు, వ్యాపారస్తుల నుండి భారీ స్థాయిలో అపరాధ రుసుముతో పాటు చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అర్హులందరికీ జగనన్న సురక్షతో లబ్ధి

గ్రామ, వార్డు సచివాలయాల్లో నెలరోజులపాటు 'జగనన్నకి చెబుదాం' కార్యక్రమానికి కొనసాగింపుగా.. జగనన్న సురక్ష కార్యక్రమం జరగనుంది. ప్రతీ సచివాలయంలోనూ క్యాంప్ నిర్వహించేలా ఏర్పాటు చేశారు. దీనికోసం 1902 హెల్ప్‌డెస్క్ కూడా ఏర్పాటు చేశారు. సమస్యలేవైనా ఉంటే ఈ నెంబర్‌కు డయల్ చేయొచ్చు.

**'లబ్ధిదారుల సమస్యను గుర్తించి పరిష్కారానికి ప్రయత్నిస్తారు'**

'మొదటి అడుగుగా వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గృహసారథులు ఒక టీమ్‌గా ఏర్పడి వారం రోజుల పాటు రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధి అందని వారిని గుర్తించి సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తారని సీఎం జగన్ పేర్కొన్నారు. 'సచివాలయాలకు వెళ్లి సర్వీస్ నెంబర్ రిజిస్టర్ చేసి టోకెన్ తీసుకుని తిరిగి ఆయా కుటుంబాలకు అందిస్తారు. సచివాలయాల పరిధిలో ఎప్పుడు క్యాంపులు పెడతారో వారికి చెప్పి ఆరోజు వారిని క్యాంపులకు తీసుకొచ్చి సమస్య పరిష్కరించేలా చూస్తారు. మండల స్థాయి అధికారులతో కూడా బృందాలు ఒక రోజంతా సచివాలయాల్లోనే ఉండి సమస్యలను పరిష్కరిస్తారు ప్రతి మండలంలో ప్రతి రోజూ 2 సచివాలయాలు కవర్ అవుతాయి. జూలై 1వ తేదీ నుంచి కూడా ఈ ?క్యాంపులను నిర్వహిస్తారు. ఎలాంటి చార్జీలు లేకుండానే ఈసేవలు అందిస్తారు. 26 జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులను పర్యవేక్షక అధికారులుగా నియమించాం. పేదల పట్ల ప్రేమ చూపిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదే' అని సీఎం జగన్ తెలిపారు.

**క్యాంపులు జరుగుతున్నప్పుడు ఎమ్మెల్యేలు సందర్శించాలి**

అన్ని క్యాంపుల్లో కూడా సేవలు అందుతన్న తీరుపై తనిఖీలు చేస్తారు. ఈ కార్యక్రమం జరుగుతున్న తీరుపై జిల్లా కలెక్టర్లు రోజువారీ సమీక్షలు చేస్తారు. వారానికి ఒకరోజు సీఎంఓ, చీఫ్ సెక్రటరీలు మానిటరింగ్ చేస్తారు. సచివాలయాల్లో క్యాంపులో నిర్వహించేటప్పుడు సదుపాయాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి.క్యాంపులు జరుగుతున్నప్రుడు కచ్చితంగా ఎమ్మెల్యేలు సందర్శించాలి. జగనన్నకు చెబుదాం ద్వారా వచ్చిన సమస్యలను ఇదే కార్యక్రమంలో మిళితం చేసి పరిష్కరించేలా చర్యలు చేపట్టాలి. ప్రజలు పూర్తిగా సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలి' అని సీఎం జగన్ స్పష్టం చేశారు.

# టీటీడీ పరిపాలన పూర్తి పారదర్శకంగా నడుస్తోంది

కాలనీల్లో ఆలయాల నిర్మాణానికిగాను టీటీడీ చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమానికి నిధులు వెల్లువెత్తాయని... ఈ ఏడాది మే 31వ తేదీ వరకు, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో భక్తులు శ్రీవారికి రూ. 861 కోట్లకు పైగా విరాళాలు అందించారని పేర్కొన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా 8.25 లక్షల మంది భక్తులు శ్రీవేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. 176 పురాతన ఆలయాల పునరుద్ధరణకు రూ. 93 కోట్లు మంజూరు చేశామని, వెనుకబడిన ప్రాంతాల్లో ఒక్కొక్కటి రూ.10 లక్షల వ్యయంతో మొత్తం 2,273 ఆలయాల నిర్మాణానికి ఆమోదం తెలిపామని చెప్పారు. వీటిలో 1953 ఆలయాలను ఏపీ దేవాదాయ శాఖ, 320 ఆలయాలను సమరసత సేవ ఫౌండేషన్ నిర్మిస్తున్నామని తెలిపారు. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాల్లో 127 ప్రాచీన ఆలయాల పునరుద్ధరణకు రూ.139 కోట్లు కేటాయించామన్నారు.

టీటీడీ పరిపాలన పూర్తి పారదర్శకంగా నడుస్తోందని, ఇందులో భాగంగా ఇప్పటికే టీటీడీ ఆస్తులు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బంగారం డిపాజిట్లపై శ్వేతపత్రం విడుదల చేశామని ఛైర్మన్ చెప్పారు. ప్రస్తుతం శ్రీవాణి ట్రస్ట్ నిధుల వినియోగంపై శ్వేతపత్రాన్ని విడుదల చేశామన్నారు. శ్రీవాణి నిధుల వినియోగంపై సందేహాలను నివృత్తి చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, నిధులు దుర్వినియోగం అవుతున్నాయని కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం చేస్తున్న నిరాధార ఆరోపణలను నమ్మవద్దని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ నిధులను పురాతన ఆలయాల పునరుద్ధరణ, నూతన ఆలయాల నిర్మాణాలకు వినియోగిస్తున్నామని పునరుద్ఘాటించారు.

ఈవో ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవాణి ట్రస్టు నిధుల వ్యవహారంపై కొందరు పీఠాధిపతులు, వీహెచ్‌పీ నేతలు తనను కలిసినప్పుడు అన్ని పత్రాలు, బ్యాంకు ఖాతాలు, బ్యాలెన్స్ మొత్తం వివరాలు చూపానన్నారు. ఈ వివరాలపై విశ్వహిందూ పరిషత్ సెంట్రల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు రాఘవులు కూడా పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. ఎవరైనా నిరాధార ఆరోపణలు చేసే ముందు లక్షలాది మంది భక్తుల మనోభావాలు దృష్టిలో ఉంచుకోవాలని, ఇలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించబడినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంఎస్ఎంఈల క్లైములను పెండింగ్ లేకుండా త్వరగా పరిష్కారం చూపేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ఔత్సాహిక పారిశ్రామివేత్తలకు ప్రోత్సాహం అందివ్వాలన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో పోర్టల్‌కు 70 దరఖాస్తులు రాగా 33 దరఖాస్తులను ఆమోదించామన్నారు. ఇండస్ట్రియల్ డెవలెప్మెంట్ పాలసీ 2015-20 మరియు 2020-23 క్రింద 9 క్లెయిములకు గాను రూ.58,69,702/- ప్రోత్సాహం మంజూరు చేయడమైన దన్నారు. నిర్ణీత సమయంలో పరిశ్రమలు స్థాపించలేని ఎస్సి, ఎస్టి యూనిట్ల వారికి జి.ఓ ఎమ్ఎస్ 7 ప్రకారం భూమి కేటాయింపు చర్యలను వేగవంతం చేయాలని పరిశ్రమలు జోనల్ మేనేజర్ కు తెలిపారు. ఆటోనగర్ లో 55 పరిశ్రమలకు మంచినీటి సరఫరా జరిగినదని, మిగిలిన 70 మందికి కూడా త్వరగా అందించాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఆటో నగర్ లో ప్రతిరోజు గార్బేజ్ రవాణా కు సంబంధించి సమస్యను ఐలా సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ గార్బేజ్ కలెక్షన్ పనులు అవసరమైన చార్జీలతో జీవీఎంసీ నిర్వహించాలని అన్నారు . ఆటోనగర్ లో ROB నిర్మాణానికి ఫైనాన్స్ డిపార్ట్మెంటు క్లియరెన్సు ఇవ్వటం జరిగిందని, రూ.27.10 కోట్లు మంజూరు జరిగినట్లు తెలిపారు. ఈ నెల చివరకు టెండర్ పనులు తుది దశకు చేరుకుంటాయని పేర్కొన్నారు . PMEGP పథకం క్రింద పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చేవారికి ఋణాలు అందించి బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని కోరారు.

విశాఖపట్నం ఆటోనగర్ స్మాల్ స్కేల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నికైన సభ్యులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సి.హెచ్.గణపతి, ఏపీఐఐసీ డిప్యూటి జెడ్ఎం త్రినాథ్ ఐలా కమీషనర్ సూర్యనారాయణ,, వాస్వా ( VASWA ) ప్రెసిడెంట్ పాండు రంగ ప్రసాద్ , వైస్ ప్రెసిడెంట్ వి.శ్రీనివాసరావు , సెక్రటరీ పి వి రామ ప్రసాద్ , ఏపీ ట్రాన్స్కో, జీవీఎంసీ, వ్యవసాయ, మత్స్య శాఖ, అగ్ని మాపక, టౌన్ ప్లానింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు , పరిశ్రమల అసోసియేషన్ సభ్యులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణకు సిద్ధంకండి

### జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ

విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** విశాఖ నగరంలో జరగనున్న స్వచ్ఛ సర్వేక్షన్ 2023 కు సంసిద్ధం కావాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో ఉన్నతాధికారులతో స్వచ్ఛ సర్వేక్షణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ విశాఖ నగరంలో జరుపుటకు తక్కువ రోజులే వ్యవధి ఉన్నందున అధికారులందరూ ఈ విషయమై అన్ని పారామీటర్స్ తో పూర్తిస్థాయిలో సిద్ధం కావాలన్నారు. పౌరాభిప్రాయ సేకరణపై ప్రజలను అవగాహనపరిచేటట్లు చర్యలు చేపట్టాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశించారు. ఒక్కొక్క ఆర్.ఆర్.ఆర్. సెంటర్ ద్వారా ఒక్కొక్క అధికారి పర్యవేక్షణలో వ్యర్థాలతో విభిన్న ఆకృతులతో తయారుచేసిన పిల్లల ఆడుకునే వస్తువులు, బుక్ కేఫ్, వేస్ట్ టు టాయ్స్ మేకింగ్ వంటివి తయారు చేయించాలని అదనపు కమిషనర్లు శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, డిడిహెచ్ దామోదరావు, ప్రాజెక్ట్ డైరెక్టర్ పాపునాయుడులను ఆదేశించారు. ఎకో-వైజాగ్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులచే పెయింటింగ్ పోటీలు నిర్వహించి ఉత్తమంగా నిలిచిన ఐదుగురు విద్యార్థుల పెయింటింగ్ లను విశాఖ నగరంలో హోర్డింగ్ ల ద్వారా ప్రదర్శించాలని ఆదేశించారు. అందుకు పాఠశాలలోని విద్యార్థులను తీర్చిదిద్ది వారిలోని సృజనాత్మకతను పెంపొందించి, మంచి ఆకృతి గల పెయింటింగ్ గీచి బహుమతులు గెలుచుకునేలా చేయాలన్నారు. 15 రోజుల పాటు విశాఖ సాగర తీరాన ఎకో-వైజాగ్ పై స్వచ్ఛ సర్వేక్షన్ సంబంధించి వినూత్న కార్యక్రమాలు, ప్రదర్శనలు జరపాలని అదనపు కమీషనర్ శ్రీనివాసరావును ఆదేశించారు.

# ట్రాన్స్ జెండర్స్ హక్కులను గుర్తించి, వారిని గౌరవించాలి

### - ఎమ్.వి.శేషమ్మ , సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి




విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** ట్రాన్స్ జెండర్స్ హక్కులు గుర్తించి, వారిని గౌరవించాలని ఎమ్.వి.శేషమ్మ , సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అన్నారు. శుక్రవారం ఉదయం ట్రాన్స్ జెండర్ హక్కులు పై జిల్లా కోర్టు సమదాయంలోని న్యాయ సేవా సధన్ లో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణ పౌరులకు ఉండే అన్ని పౌర హక్కులు ట్రాన్స్ జెండర్ లకు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. వారి హక్కులను గుర్తించి, గౌరవించాలని అన్నారు. ట్రాన్స్ జెండర్లు కు ఉన్న హక్కులపై వారికి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు . ట్రాన్స్ జెండర్ హక్కులను కాపాడడానికి ప్రభుత్వంలో అనేక విభాగాలు పనిచేస్తున్నాయని అన్నారు. ట్రాన్స్ జెండర్లు తమకు ఉన్న హక్కులు తెలుసుకోవాలన్నారు. ప్రతి ట్రాన్స్ జెండర్ తప్పనిసరిగా ప్రభుత్వం నుంచి గుర్తింపు కార్డు పొందాలని దీనివలన ఆధార్ కార్డు, ఓటర్ కార్డు , రేషన్ కార్డు , బ్యాంక్ అకౌంట్ వంటివి సులభంగా పొందవచ్చు అని అన్నారు. 2019 సంవత్సరంలో 'ట్రాన్స్ జెండర్స్ పర్సన్స్ ప్రొటెక్షన్ అఫ్ రైట్స్ యాక్ట్ ' అమలులోకి వచ్చిందని తెలిపారు. న్యాయపరమైన సలహాలకు టోల్ ఫ్రీ నెంబర్ 15100 , ప్రభుత్వ పరంగా 1901 కు సంప్రదించవచ్చు అని పేర్కొన్నారు . ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిని జె. మాధవి, వి.సునీల్ , డి సి పి , పౌర సరఫరాల అధికారి సూర్యప్రకాశరావు, జిల్లా వైద్య శాఖ అధికారి జగదీశ్వరరావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టర్ డైరెక్టర్ వెంకటేశ్వరి , సూర్య కళ , డిపిఓ, మెప్మా , సీనియర్ అడ్వకేట్లు జి లక్ష్మి, రాంబాబు, సిస్టర్ అమృత, నీతోడు సొసైటీ ఫర్ ట్రాన్స్ జెండర్స్ పర్సన్స్ , వన్ స్టెప్ సెంటర్ సభ్యులు , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, ట్రాన్స్ జెండర్లు తదితరులు పాల్గొన్నారు.



# రూ.కోటితో రాజీవ్ ఇండోర్ స్టేడియం ఆధునీకరణ పనులకు శంకుస్థాపన



గాజువాక (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 65 వ వార్డు,వికాస్ నగర్ లోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో రూ.కోటి వ్యయంతో చేపట్టనున్న ఆధునీకరణ పనులకు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి లు శంకు స్థాపన చేశారు. వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా స్టేడియంలో ఫ్లోరింగ్ దెబ్బతిని ఉందని దీనిని పూర్తి స్థాయిలో ఆధునీకరించేందుకు ఇంటర్ లాకింగ్ రబ్బరుతో పునరుద్దరిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు అనువుగా ఉండేలా సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. దీనితో పాటు ఈత కొలను కూడా త్వరలో అందుబాటులోకి తెస్తామన్నారు. కొండవాలు ప్రాంతాలతో ముడిపడి ఉన్న వార్డులో ప్రధాన గెడ్డ ఆధునీకరణకు రెండు కోట్లతో పనులు చేపడుతున్నట్టు చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సూచన మేరకు విశాఖ నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని తెలి పారు. ఈ కార్యక్రమంలో 70 వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు,జోనల్ డీఈ ఎంఆర్ఎస్ అప్పారావు,ఈఈ ప్రసాదబాబు, ఏఈ గణపతి సూర్యారావు,వర్క్ ఇన్స్పెక్టర్ గోపాల్,స్థానిక వార్డు కమిటీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు లోకనాథం,పెద్దింటి మంగు నాయుడు, మద్దాల అప్పారావు, నాగిశెట్టి శ్రీనివాస్,జుత్తు లక్ష్మీ,జన సతీశ్,ఆర్మీ సతీశ్,పెంద్ర రాజు, అప్పలరాజు, అప్పలరెడ్డి,అవంతి తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు గ్యారెంటీ

# టీడీపి చైతన్య రథయాత్రకు పూడిమడకలో పసుపు సైన్యం




అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : మత్స్యకార గ్రామమైన పూడిమడకలో తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్రకు పూడిమడక పసుపు సైనికులు బ్రహ్మరథం పెట్టారు. శుక్రవారం ఎలమంచిలి నియోజకవర్గంలో చేపట్టిన చైతన్య రథయాత్రకు పూడిమడకలో టిడిపి సీనియర్ నాయకులు మేరుగు బాపునాయుడు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి హారతులు ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే అని టిడిపి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, పప్పల చలపతిరావు, బండారు సత్యనారాయణమూర్తి, అనకాపల్లి జిల్లా టిఎన్ టియుసి ప్రధాన కార్యదర్శి పొన్నమల్ల కొండబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు మేరుగు వెంకటరావు, టిడిపి నాయకులు మేరుగు మహేష్, ఉమ్మిడి కొండయ్య అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు గడప గడపకు కార్యక్రమానికి విశేష స్పందన

## ఎమ్మెల్యే అదీప్ కు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం



పరవాడ (విజయభాను న్యూస్) : జీవీఎంసి 79 వ వార్డు పరిధి దేపాత్రునిపాలెంలో పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం శుక్రవారం ఉత్సాహంగా ముందుకు సాగింది. స్థానిక వైకాపా నాయకులు, అధికారులతో ఎమ్మెల్యే ప్రతి గడపకు తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్దిని వివరిస్తూ ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు సీసీ డ్రైన్స్,సీసీ రోడ్లు గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగ సంబంధిత అధికారులకు వాటి నిర్మాణాలకు అవసరమైన ఎస్టిమేట్లు తయారు చేయమని ఆదేశాలిచ్చారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఏపి సియం జగనన్న వారి అభివృద్ధికోసం అహర్నిసలు పనిచేస్తున్నారని,జగనన్న పాలనపై ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 79 వ వార్డు వైకాపా ఇంచార్జి అప్పికొండ మహలక్ష్మి నాయుడు,సీనియర్ నాయకులు కాసు అంజిరెడ్డి,రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరక్టర్ పూర్ణానందశర్మ,85 వ వార్డు వైకాపా నాయకులు ఇల్లపు ప్రసాద్, యూత్ లీడర్ కర్రి వినోద్,దేవిరెడ్డి వెంకటరమణ,కన్వినర్లు పండూరి రమణ,రేబాక నరేష్,శనివాడ సురేష్,ఎస్ కళ్యాణి,ముత్యాలమ్మపాలెం సర్పంచి చింతకాయల సుజాత ముత్యాలు,మాజీ ఇసియస్ చైర్మన్ చల్లా కనకారావు, పెద్ద చెరువు ఆయా కట్టు దారుల సంఘం ప్రెసిడెంట్ డ్డి శ్రీనివాసరావు,వర్రి హరి,స్థానిక వైకాపా నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది,వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30 వ తేదీన గాంధీ విగ్రహం వద్ద మహా ధర్నా



గాజువాక (విజయభాను న్యూస్ ): రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని ఈనెల 30న జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మహాధర్నాను నిర్వహించాలని వామపక్ష పార్టీలు తీర్మానించాయి. శుక్రవారం గాజువాక సీపీ సీపీఎం కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీల వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వామపక్ష నేతలు సత్య నారాయణ, విష్ణు అన్నారు. ధర్నా జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 25న రాజాం రచయితలవేదిక సమావేశం

రాజాం (విజయభాను న్యూస్) : ఈనెల 25 రాజాంలో శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో ఉదయం 10 గంటలకు రారవే సమావేశం జరుగనుందని నిర్వాహకులు గార రంగనాథం శుక్రవారం తెలిపారు. ప్రముఖ రచయిత డాక్టర్ ఆల్తి మోహనరావు అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో రాజాపు శాంతారావు అర్ధనారి నవల - సామాజిక పపరిశీలన అనే అంశంపై ప్రసంగం చేస్తారని అన్నారు. అనంతరం కవుల స్వీయ రచనా పఠనం ఉంటుందని తెలిపారు. రాజాంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన కవులు, రచయితులు హాజరుకావాలని కోరారు.

# చోడవరంలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ర్యాలీ

## - డ్రగ్స్ వాడటం వలన యువత నిర్వీర్యం - సమాజానికి, దేశానికి తీరని నష్టం

## - సీఐ శ్రీనివాసరావు




చోడవరం, (విజయభాను న్యూస్) : ఈనెల 26 డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా చోడవరం పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి విద్యార్థులు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. చోడవరం సీఐ శ్రీనివాసరావు తో పాటు, ఎస్ ఐ. అప్పలనాయుడు పాల్గొని డ్రగ్స్ వాడకం వలన కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. యుక్త వయసులోనే డ్రగ్స్ వాడటం వలన యువత నిర్వీర్యం అవుతుందని, అలాగే సమా జానికి, దేశానికి తీరని నష్టం వాటిల్లుతుందన్నారు. జీవితంలో స్థిరపడటానికి కళాశాల ప్రాయం ఎంతో ముఖ్యమని, దానిని అనవసర వాటికి, అసాంఘిక పనులకు వెచ్చించకుండా, భవిష్యత్తులో ఉన్నతంగా స్థిరపడేందుకు చదువుపై శ్రద్ధ పెట్టి, ఉన్నత శిఖరాలు అందుకునేలా దృష్టి సారించాలని సిఐ శ్రీనివాసరావు సూచించారు. అనంతరం ప్రభుత్వ కళాశాల నుండి ప్రధాన రహదారి మీదుగా కొత్తూరు జంక్షన్ కు చేరుకొని మనోహరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వివాదాస్పద జ్యూట్ మిల్ భూములను కొనుగోలు చేసి నష్టపోవద్దు

## టీడీపీ జిల్లా కార్యదర్శి పిట్టా సురేష్



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : కోర్టు వివాదాల్లో వున్న చిట్టివలస జ్యూట్ మిల్ భూములను కొనుగోలు చేసి ప్రజలు నష్ట పోవద్దని టీడీపీ జిల్లా కార్యదర్శి పిట్టా సురేష్ అన్నారు. జీవీఎంసీ ఒకటో వార్డు చిట్టివలస కొత్త పేట లోని టీడీపీ వార్డు కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ. కార్మికులకు పూర్తి నష్ట పరిహారం చెల్లించకుండా ఆస్తులను అమ్మకం చేస్తున్న మిల్లు యజమానిపై వివిధ కోర్టు ల్లో పలు కేసులు వున్నాయని, ఇందులో ఏడు కేసల్లో అరెస్ట్ వారెంట్ కూడా జారీ అయ్యింది అని అన్నారు. అయినప్పటికీ దళారులు ప్రమేయంతో నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్ లు వేస్తూ వాటిలో లొసుగులను కప్పిపుచ్చుతూ అమాయక ప్రజలకు వీటిని అధిక ధరలకు అంటగట్టి మోసం చేస్తున్నారని ఆరోపించారు. మిల్లు యాజమాన్యంతో కుమ్మక్కై దళారీలు అమ్ముతున్న ఈ భూముల్లో ప్రభుత్వ బంజర్లు, నదీ గర్భాలు, చెరువులు కోనేరులు, గ్రామకంతం స్థలాలు ఉన్నాయన్నారు. ఈ భారీ భూ కుంభకోణం అధికార పార్టీ కనుసనల్లోనే జరుగుతుందన్నారు. చిట్టివలస జూట్ మిల్ యాజమాన్యం చేస్తున్న ఈ భూకబ్జాలు అన్నింటికీ అధికార యంత్రాంగం ఏ విధంగా సహకరిస్తుందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓ పక్క నష్టపరిహారం చెల్లించకుండా కార్మికులను ఇప్పటికే మోసం చేసిన యాజమాన్యం, ఇప్పుడు కొత్తగా ఆస్తుల అమ్మకం పేరిట అనేక మంది ప్రజలను కూడా దారుణంగా మోసం చేస్తున్న విషయాన్ని ఆధారాలతో సైతంగా జిల్లా కలెక్టర్కు మరియు ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. ప్రజలు ఇప్పటికైనా అప్రమత్తంగా ఉండి వివాదాస్పద స్థలాలు కొని మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ స్థలంలో ఉన్న జూట్ మిల్ క్వార్టర్ నుంచి కార్మిక కుటుంబాలను ఖాళీ చేయించాలని యాజమాన్యం చూడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రభుత్వ భూముల్లో ఉన్న ఈ క్వాటర్లపై మిల్లు యాజమాన్యానికి ఎలాంటి హక్కు లేదన్న విషయాన్ని గుర్తుంచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు టి డి పి అధ్యక్షుడు తమ్మిన సూరిబాబు, రెండోవార్డ్ అధ్యక్షుడు బడిగంటి నీలకంఠం, సీనియర్ నాయకులు గిడుతూరి శ్రీనివాసరావు, తమ్మిన సూర్యప్రకాశ్ , పిల్ల రాజేష్, జోగ సన్యాసిరావు, దిండి వెంకటేష్, మద్దిల సుబ్బారావు , పల్లా అప్పల కొండ, అడ్డగర్ల రవి కుమార్ , పిట్టా రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సూపర్ వైజర్ శ్యామలా కుమారి ఆద్వర్యంలో

# అంగన్వాడీ కేంద్రం లో జనాభాగీదారి



అనంతగిరి, విజయభాను న్యూస్ : గుమ్మకోట పంచాయతీ గుజ్జెల గ్రామంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్ శ్యామలా కుమారి ఆద్వర్యంలో అంగన్వాడీ కేంద్రం లో జనాభాగీదారి కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం అంగన్వాడీ సూపర్ వైజర్ మరియు ఆటపాటలు ద్వారా అందించే విద్య పై తల్లితండ్రులకు అవగాగానా కల్పించడమైనది ఆటపాటలు ద్వారా పిల్లల్లో కలిగే అభివృద్ధి గురించి ఉధహరించడమైనది అనంతరం 6 సంవత్సరాలు పూర్తి అయిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే మరియు 3 సంవత్సరాలు పూర్తి అయినా పిల్లలకు అక్షరాబ్యాసం చేసి ప్రెస్కూల్ లో జాయిన్ చేసుకోవటం జరిగింది అనంతరం జనాభాగిదారి ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో సెక్టార్ సూపర్ వైజర్, పాఠశాల ఉపాద్యాయులు అంగన్వాడీ కార్యకర్త పాగి శింహాచలం, అంగన్వాడీ హెల్పర్, కిమిడి లక్ష్మి, గర్భిణీ లు బాలింత లు పిల్లల తల్లులు పాల్గొన్నారు.





# విజయభాను సంపాదకీయం

## శాస్త్ర విజ్ఞానంపై కక్ష !

గత ఏడాది 300కి పైగా సైన్స్ అవార్డులను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం తాజాగా మరో తొంభై రెండింటిని రద్దు చేయడం శాస్త్ర విజ్ఞానం పైన, శాస్త్రీయ దృక్పథంపట్ల కమలనాథుల కక్షకు తార్కాణం. సైన్స్, హెల్త్ రంగాల్లో అవార్డులను నిలిపేయాలని శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడెమీ ఈ అవార్డులను నిలిపేసినట్టు ప్రకటించింది. యువ శాస్త్రవేత్తలు, సైన్స్ టీచర్లు, అంతర్జాతీయ హెూదా కలిగిన శాస్త్రవేత్తలు, మున్నగువారికి ఇవ్వడానికి ఉద్దేశించిన 72 అవార్డులను రద్దు చేసింది. నేషనల్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ ఇండియా కూడా 20కి పైగా అవార్డులను రద్దు చేసింది. శాస్త్రవేత్తల కోసం శాస్త్రవేత్తలు ఏర్పాటు చేసిన అవార్డులను అర్ధంతరంగా హఠాత్తుగా రద్దు చేయడాన్ని బుద్ధిజీవులు విమర్శించడం సహజం. ఇది మన శాస్త్రీయ సంస్థల స్వయంప్రతిపత్తిని లాక్కునేందుకు చేపట్టిన ప్రక్రియని కొందరు ఆగ్రహిస్తున్నారు. ప్రభుత్వ నిధులు పొందుతున్న సంస్థ ఎవరికి ఎప్పుడు అవార్డులు ఇవ్వాలనేది ప్రభుత్వమే నిర్ణయించాలన్నది ఇందలోని ఆంతర్యమని ఓ శాస్త్రవేత్త వ్యాఖ్యానించారు. స్వయంప్రతిపత్తి సంస్థలుగా పేర్కొనబడే ఆయా సంస్థలను పూర్తిగా సర్కారు పెత్తనంలో నడపడానికేనని అంటున్నారు. యువ శాస్త్రవేత్తలకు, సైన్స్ టీచర్లకు అవార్డులు రద్దు చేయడాన్ని కేవలం వారి కెరీర్‌లోని అవకాశాలను గుంజు కోవడంగా కాకుండా వారిలో శాస్త్ర విజ్ఞానం పట్ల గల తృష్ణను చంపెయ్యాలన్న దుర్బుద్ధితో సర్కారు చేసిందని భావించాల్సి ఉంటుంది. శాస్త్రీయ దృక్పథాన్ని (సైంటిఫిక్ టెంపర్) అభివృద్ధి చేయడం భారత పౌరుల ప్రాథమిక బాధ్యతగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఎ(హెచ్) పేర్కొంది. కనుక భారతీయ పౌరులందరూ శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి యుండాలి, అలా ఉండేలా ప్రోత్సహించాలి. కానీ సాక్షాత్తూ కేంద్ర ప్రభుత్వమే అందుకు విరుద్ధంగా వ్యవహరించడం దారుణం. రాజ్యాంగంలో శాస్త్రీయ దృక్పథాన్ని ప్రాథమిక బాధ్యతగా పేర్కొన్నది యావత్ ప్రపంచంలో ఒక్క భారత దేశమే! జవహర్‌లాల్ నెహ్రూ తన 'డిస్కవరీ ఆఫ్ ఇండియా'లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించవలసిన ఆవశ్యకత గురించి వివరించారు. అది జాతీయోద్యమ భావన. స్వతంత్ర భారత ప్రభుత్వం ఏర్పడ్డాక శాస్త్ర విజ్ఞానాన్ని అభివృద్ధి చేసేందుకు, ప్రోత్సహించేందుకూ ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలను స్థాపిం చారు. సిఎస్ఐఆర్, ఎన్‌సిఎస్‌టిసి వంటివి ఎన్నో వచ్చాయి. సమకాలీన ప్రపంచంలో సైతం మన శాస్త్ర జ్ఞులు, ఇంజనీర్లు, డాక్టర్లు అగ్ర భాగాన ఉన్నారంటే అటు వంటి అవగాహనతో ఎంతో ముందు చూపుతో స్థాపించిన వివిధ ఐఐటిలు, ఐసిఎంఆర్, ఎయిమ్స్ వంటివీ కారణం. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం, హేతువాద దృష్టి, ప్రశ్నించే తత్వం పెరిగితే ఛాందస భావాలు, మూఢ విశ్వాసాలు వంటివాటికి ఎదురుదెబ్బ తగులుతుంది. మత ప్రాతిపదికన ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడమే లక్ష్యంగా గల సంఘపరివార్ శక్తులకు శాస్త్రీయ దృక్పథం, హేతుబద్ధత శత్రువుల వంటివే. అందుకే ప్రముఖ హేతువాదులైన ధబోల్కర్, గౌరీ లంకేష్, పన్సారే లాంటివారిని హత్య గావించారు. భౌతికంగా వారిని మట్టుబెట్టినా, అనేకమందిని బెదిరించినా హేతువు ను అడ్డుకోవడం సాధ్యం కావడంలేదు. అందుకే ఆ కుదురు నుండే వచ్చిన ప్రభుత్వ పెద్దలు ఈ వ్యవస్థలో భాగంగావున్న శాస్త్రీయ దృక్పథానికి తూట్లు పొడవాలని ఇటువంటి కుయత్నాలు చేస్తున్నారు. ఇటు వంటి కుట్రలను విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, శాస్త్రవేత్తలూ, ప్రగతి కాముకులు ఒక్కటై ఎదిరించాలి. భారత దేశ చరిత్ర, భారతీయ తాత్వశాస్త్రంలో చార్వాకులు, సాంఖ్యులు వంటివారి పాత్ర ఎంతో గొప్పది. వారి వారసత్వంగా సైన్సును, శాస్త్రీయ దృక్పథాన్ని నిలబెట్టడానికి, మరింతగా ప్రోత్సహించడానికీ భారతీయు లందరమూ కృషి చేయాలి. ఛాందసత్వానికి, మౌఢ్యానికీ పెద్దపీట వేస్తున్న మోడీ సర్కారు విధానాల్ని తిప్పికొట్టాలి.

## శిల్పారామం లో ఆల్ ఇండియా క్రాఫ్ట్ బజార్ ప్రారంభం



మధురవాడ (విజయభాను న్యూస్) : దేశవిదేశాలలో చేనేత ఉత్పత్తులకు ఎంతో ఆదరణ ఉందని నాణ్యమైన వాటిని తయారు చేస్తూ చేనేత రంగం అభివృద్ధిలో అడుగులు వేస్తుందని భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ అన్నారు. మధురవాడ శిల్పారామం జాతరలో శుక్రవారం ఆల్ ఇండియా క్రాఫ్ట్ బజార్ ను అయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హస్తకళలు, చేనేత వస్తువులు ఉత్పత్తి ధరలకే విక్రయిస్తుండటంతో వినియోగదారులకు సరసమైన ధరలకు లభించే అవకాశముందన్నారు. వృత్తి కళాకారులను, చేనేత, హస్తకళల ఉత్పత్తిదారులను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. స్పెషల్ క్రాఫ్ట్ బజార్ పేరుతో దేశంలోని వివిధ ప్రాంతాల్లో లభ్యమయ్యే వస్తువు లను ఒకచోటకు తెచ్చి ప్రదర్శిస్తుండటం, విక్రయిస్తుం డటం ఒక ప్రత్యేక కళ అన్నారు.

మధురవాడ తదితర పరిసర ప్రాంత ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. విశాఖ ఆర్టీసియన్స్ డవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు మహమ్మద్ నసీమ్, సలీం మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో హైదరాబాద్ మంచి ముత్యాలు, కలంకారి పెయిం టింగ్స్ మార్బల్ బొమ్మలు, సారాన్పూర్ ఫుడ్ కాల్సంగ్, బ్లాక్ మెటల్, అగరబత్తులు, ఏటి కొప్పాక బొమ్మలు,

బీట్స్ జ్యూవల, కార్పెట్స్ రాజస్థాన్ బెడ్ షీట్స్, బెంగాల్ కాటన్ శారీస్, కాటన్డ్రన్ మెటీరియల్స్, దివాన్ షిట్స్, టాప్స్, కలంకారీ డ్రస్ మెటీరియల్స్, బ్యాగులు, ఒరిస్సా ఆస్టిక్ వర్క్స్, మధులనీ ఇంకా ఎన్నో రకాల వస్తువులు ఈ ప్రదర్శనలో చోటు చేసుకున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శన తేది 22-06-2023 నుండి 16-07-2023 వరకు ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శిల్పారామం ఏ ఓ విశ్వనాథ్ రెడ్డి, భీమిలి నియోజకవర్గం ఇన్చార్జి ముత్తంశెట్టి మహేష్, నగర కార్పొరేషన్ చైర్మన్ పిల్లా సుజాత సత్యన్నారాయణ, 5వ వార్డు అధ్యక్షులు పోతిన హనుమంత్ రావు, 6వ వార్డు అధ్యక్షులు బొట్టా అప్పలరాజు, 7వ వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాస్, వంకాయల మారుతి ప్రసాద్, పిల్లా కృష్ణ మూర్తి పాత్రుడు, పిల్లా సూరిబాబు, అల్లాడ లింగేశ్వర రావు, పొతిన మూర్తి బాబు, పిల్లా రమణ, సియ్యాద్రి కనకరాజు, రాయిన సాయి, జగుపిళ్ళ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మీ అంకిత భావమే.. నా విజయాలకు కారణం

### భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు

విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు వినూత్న ఒరవడికి శ్రీకారం చుట్టారు. తన 50 ఏళ్ల ప్రజా జీవన ప్రస్థానాన్ని పురస్కరించుకొని.. గతంలో తన దగ్గర వివిధ హెూదాల్లో సేవలు అందించిన వారితో ప్రత్యేక ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అటెండర్ నుంచి ఐఏఎస్ అధికారి వరకూ అందర్నీ సత్కరించారు. విశాఖపట్నంలోని ఏ-1 కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గతంలో ఆయన దగ్గర పని చేసిన వ్యక్తిగత సహాయకుల నుంచి ప్రభుత్వాధికారుల వరకు అందరూ హాజరయ్యారు. ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరించిన వెంకయ్యానాయుడు.. కార్యక్రమానికి వచ్చిన వారందర్నీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వెంకయ్యానాయుడు మాట్లాడుతూ.. గత 50 ఏళ్లుగా తన సతీమణి ఉష సహకారంతో పాటు.. వివిధ హెూదాల్లో తనతో పాటు కలిసి పని చేసిన సిబ్బంది అంకితభావమే తన విజయాలకు కారణమని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు, వివిధ వృత్తుల్లో స్థిరపడిన వారెవరైనా సేవాభావంతో ముందుకు సాగాలని ఆయన అన్నారు. సమయపాలన, క్రమశిక్షణ, బృంద స్ఫూర్తి, సేవాభావం, అంకితభావం, పరిపూర్ణ దృష్టి, నీతి, రీతి తదితర ఎనిమిది గుణాలు జీవితంలో ఉన్నతిని కల్పిస్తాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఏ రంగంలో ఉన్నా, ఏ స్థాయిలోఉన్నా.. సేవా భావాన్ని మాత్రం మరవకూడదని సూచించారు. సమావేశానికి వచ్చిన వారందరికీ భారతీయ సంప్రదాయం ప్రకారం..నూతన వస్త్రాలు అందజేశారు. అనంతరం తెలుగువారి సంప్రదాయ వంటకాలతో వారికి ప్రత్యేక విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారి మనవడు, మనువరాళ్లు కలిసి వెంకయ్యానాయుడు జీవిత విశేషాలతో రూపకల్పన చేసిన యాప్, వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు.

## పాట్నా మీటింగ్ సక్సెస్.. మోదీని గద్దె దించేందుకు విపక్షాల వ్యూహాలు

### - పాట్నాలో ముగిసిన ప్రతిపక్షాల ఐక్యత సమావేశం - మరోసారి మరోచోట భేటీ నిర్వహించాలని నిర్ణయం - బీజేపీకి వ్యతిరేకంగా వచ్చే ఎన్నికల్లో ఉమ్మడిగా పోరాడాలని నిర్ణయం



బిహార్ : బిహార్ రాజధాని పాట్నాలో నిర్వహించిన ప్రతిపక్షాల ఐక్యత సమావేశం ముగిసింది. దేశంలో ఉన్న 17 పార్టీల నేతలు ఈ భేటీకి హాజరయ్యారు. శుక్రవారం ఉదయం 11 గంటల 30 నిమిషాలకు ప్రారంభమైన సమావేశం మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు పూర్తయింది. అయితే ఈ భేటీ సంతృప్తి కరంగా సాగిందని పాల్గొన్న నేతలు పేర్కొన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని గద్దె దింపాలన్న లక్ష్యంతో ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకం కావాలని నిర్ణయించారు. బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నేతృత్వంలో ఈ సమావేశం జరిగింది. అయితే త్వరలోనే తదుపరి సమావేశం నిర్వహించాలని నేతలు నిర్ణయం తీసుకున్నారు. విపక్ష పార్టీల తర్వాతి సమావేశం హిమాచల్‌ప్రదేశ్ రాజధాని సిమ్లాలో జరుగుతుందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వెల్లడించారు. 2024 ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా ఆయా రాష్ట్రాల్లో కలిసికట్టుగా ఏవిధంగా పోరాడాలనే విషయంపై సిమ్లా సమావేశంలో ఒక ఎజెండాను రూపొందిస్తామని తెలిపారు.

ఇది సిద్ధాంతాల మధ్య పోరు అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. నిజానికి తమలో విభేదాలు ఉన్నప్పటికీ కలిసికట్టుగా పోరాడాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. సిద్ధాంతాలపై పరస్పరం చర్చించుకుని వాటిని పరిరక్షించుకునేందుకు కృషిచేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. దేశ పునాదులపై బీజేపీ దాడి చేస్తోందని.. ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి ఐక్యంగా పోరాడితేనే దేశాన్ని రక్షించుకోవచ్చని పేర్కొన్నారు.

**మమతా బెనర్జీ**

విపక్షాలన్నీ కలిసికట్టుగానే ఉన్నాయని.. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కలిసికట్టుగానే పోరాటం చేస్తాయని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. చరిత్రను మార్చాలని బీజేపీ భావిస్తోందన్న దీదీ.. బిహార్ నుంచే చరిత్రను కాపాడాలని తాము నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఫాసిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం వినిపించడమే ప్రతిపక్ష పార్టీల లక్ష్యమని చెప్పారు. జమ్ము కశ్మీర్‌లో విచ్ఛిన్నమైన ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించేందుకు విపక్ష పార్టీలతో కలిసి పాట్నా సమావేశంలో పాల్గొన్నట్లు నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ప్రజాస్వామ్యం హత్యకు గురైన జమ్ము కశ్మీర్‌లో తాను, మెహబూబా ముఫ్తీ ఉన్నామని అన్నారు. ప్రజాస్వామ్యంపై అమెరికాలో గురువారంనాడు చర్చలు జరిగాయని, జమ్మూకశ్మీర్‌కు ప్రజాస్వామ్యం ఎందుకు చేరువకాలేదని ఒమర్ ప్రశ్నించారు.

**తర్వాతి భేటీ**

ప్రస్తుతం పాట్నాలో జరిగిన సమావేశం ప్రతిపక్షాల ఐక్యతకు తొలి అడుగు మాత్రమేనని భేటీలో పాల్గొన్న నేతలు వెల్లడించారు. అయితే వచ్చే 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్షాలు అన్నీ కలిసికట్టుగా పోరాడాలని ఈ సమావేశంలో అందరు నేతలు ఒక అభిప్రాయానికి వచ్చారు. తర్వాతి సమావేశం హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లాలో జులైలో నిర్వహించనున్నట్లు తెలిపారు. జులై 10 నుంచి 12 వరకు 3 రోజుల పాటు ఉండవచ్చని తెలుస్తోంది. అయితే ఈ సిమ్లా సమావేశం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నేతృత్వంలో జరగనున్నట్లు స్వయంగా ఆయనే ప్రకటించారు. ఈ సిమ్లా సమావేశంలో తదుపరి స్థాయి చర్చలు ఉండనున్నట్లు తెలుస్తోంది. దాదాపు 450 స్థానాల్లో బీజేపీకి వ్యతిరేకంగా విపక్షాలకు సంబంధించి ఒకే ఒక అభ్యర్థిని బరిలోకి దింపాలని నిర్ణయించనున్నట్లు సమాచారం. అయితే ఆయా రాష్ట్రాల్లో.. ఆయా స్థానాల్లో బీజేపీ పోటీలో లేని నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి.. స్థానిక పార్టీలకు మధ్య పోరాటం ఉన్న నేపథ్యంలో అక్కడ ఏం చేయాలన్న దానిపై తదుపరి సిమ్లా సమావేశంలో కూలంకషంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది.

**పార్టీల మధ్య విబేధాలు**

అయితే ఈ సమావేశానికి హాజరైన పార్టీల్లో కొన్ని పార్టీలకు విబేధాలు ఉండటం ఉమ్మడి ప్రతిపక్ష పోరుకు కొంత ఇబ్బందులు కలగవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## దేశం ఐక్యత కోసం ప్రాణాలర్పించిన గొప్ప నేత డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ : కేఎన్ఆర్



గాజువాక (విజయభాను న్యూస్): దేశం గర్వించ దగ్గ గొప్ప వ్యక్తి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని గాజువాక బీజేపీ కన్వీనర్ కర్ణం రెడ్డి నర్సింగరావు అన్నారు. గాజువాక పాత కర్ణవాని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ నాయకులు తో కలిసి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కర్ణం రెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ 1901 జులై 6 వ తేదీన జన్మించిన శ్యాంప్రసాద్ ముఖర్జీ ప్రముఖ జాతీయవాద నేతల లో ముఖ్యుడు అని 1951 సవంత్సరం లో జనసంఘ్ పార్టీ స్థాపించి ఆధునిక హిందుత్వ జాతీయ వాదన్ని ప్రగాఢంగా విశ్వాసించారు అన్నారు.అప్పటి ప్రధాని జవహరలాల్ నెహ్రూ ప్రభుత్వంలో పరిశ్రమల శాఖ మంత్రి గా పనిచేసి వారి విధి, విధానాలు నచ్చక జనసంఘ్ పార్టీ ని స్థాపించి ఆయన మరణించేంత వరకు ఆ పార్టీ అధ్యక్షునిగా కొనసాగారని దేశం లో రెండు జెండాలు,

ఇద్దరు ప్రధానులు, రెండు రాజ్యాంగాలు ఉండకూడదు అని సంకల్పించి న గొప్ప నేత అని కాశ్మీర్ లో ఆర్టికల్ 370 కి వ్యతిరేకం గా నిరాహార్ దీక్ష కూడా చేపట్టారు అన్నారు. అప్పుడు ఆయన స్థాపించిన జనసంఘ్ పార్టీ నే తరువాత జనతా పార్టీ గా, ఇప్పుడు భారతీయ జనతా పార్టీ గా ఆవిర్బవించి దేశంలో అత్యధిక కార్యకర్తలు ఉన్న పార్టీ గా ఆవిర్బవించింది అన్నారు.

ఈ కార్యక్రమం లో శశిధరన్ పిల్లే, బాట శ్రీను, గుటూరు శంకరావు,నాగేశ్వరావు, పేర్ల అప్పారావు, అమ్మ భాస్కర్, అయ్యల నాయుడు,సోమశేఖర్,జీలకర్ర రమణా, సాలపు నూకరాజు, నాయుడు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కలపాక రైతు భరోసా కేంద్రం వద్ద వరి విత్తనాలు పంపిణీ



పరవాడ :-పరవాడ మండలం కలపాక రైతుభరోసా కేంద్రం వద్ద శుక్రవారం వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. మొదటిసారిగా విత్తన శుద్ధి కోసం సూడోమోనస్ ఫ్లోరిసెన్స్ లిక్విడ్ రూపం లో రైతులకు అందిస్తూ, వాడే విధానాన్ని మరియు ఎంత మోతాదులో వాడాలన్నది వ్యవసాయ శాఖవారు రైతులకు వివరించారు. స్వయంభువరం లో ప్రకృతి వ్యవసాయం ఆచరిస్తున్న 50 ఎకరాలు వరి పంటకు అయ్యే వ్యయాన్ని రీ సస్టైనబిలిటీ కంపెనీ భరిస్తుంది. ఈ కార్యక్రమంలో కలపాక సర్పంచ్ బొండా కనకరావు, మండల వ్యవసాయ అధికారిని చంద్రావతి, వి ఎ ఎ అనిత, కె రవి కుమార్( ఏజీఎం - సిడబ్ల్యూ ఎంపీ) , సి హెచ్ మహేంద్ర సిఎస్ఆర్ హెడ్, కె శ్రీకాంత్ డిప్యూటీ హెడ్ రాంకీ ఫౌండేషన్, ఎగ్జిక్యూటివ్ శ్రీనివాసరావు మరయు రైతులు పాల్గున్నారు.

# ఘనంగా శ్రీ సత్యదేవుని జన్మ నక్షత్ర పూజలు



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో రత్నగిరి వాసుడైన శ్రీ సత్య దేవుడి జన్మ నక్షత్రం మఖ సందర్భంగా శుక్రవారం శ్రీ స్వామి,అమ్మవార్లకు జన్మ నక్షత్ర పూజలు నిర్వహించారు. ముందుగా వేకువ జామున రెండు గంటలకు స్వామి వారిని అర్చక స్వాములు సుప్రభాత సేవతో మేలుకొలిపి అభ్యంగ స్నానమా చరింపజేశారు. అనంతరం పంచామృతాలతో అభిషేకించి స్వామి వారికి నూతన పట్టు వస్త్రాలను ధరింపజేశారు. అనంతరం ప్రధాన ఆలయంలో మూల వరకు మహన్యాస పూర్వక అభిషేకాలు చేపట్టారు. ఈ సందర్భంగా స్వామి,అమ్మవార్లను ప్రధాన ఆలయాన్ని వివిధ సుగంధభరిత పుష్పాలతో అలంకరించారు. అనంతరం 9 గంటలకు యాగశాలలో అర్చకులు ఆధ్వర్యంలో వేద పండితులు,వ్రత పురోహితులు తదితరులు ఆయుష్య హెూమం మొదలు పెట్టి 11 గంట లకు పూర్ణాహుతి గావించారు.

ఈ కార్యక్రమంలో..

దేవస్థానం అధికారులు, సిబ్బంది,భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

### గాజువాక జంక్షన్లో
## యువకుడి చెంప చెల్లుమనిపించిన యువతి



గాజువాక (విజయభాను న్యూస్ ): ప్రేమ పేరుతో వేధిస్తున్న యువకుడికి యువతి దేహశుద్ధి చేసింది. పేర్లు మార్చి యువతికి ఫోన్ చేసి విసిగిస్తున్న వినయ్ అనే యువకుడిని అన్నయ్య, స్నేహితులతో పట్టుకొని పాత గాజువాక జంక్షన్లో చెంప చెళ్లుమనిపించి శభాష్ అనిపించింది. సమయానికి కానిస్టేబుల్ వచ్చి వారిని అడ్డుకుని ఆ యువకుడిని స్టేషన్కి తీసుకెళ్లారు.

# చోడవరంలో మహిమాన్వితం

**- జగన్నాథ స్వామి దశ అవతార మహెూత్సవం**
**- శ్రీ వరాహ అవతారంలో భక్తులకు దర్శనం**



చోడవరంలో శ్రీ వరాహ అవతారంలో జగన్నాథ స్వామి

చోడవరం, (విజయభాను న్యూస్) : చోడవరం లోని అతి ప్రాచీన దేవాలయం కేశవ స్వామి దేవస్థాన మండపంలో కొలువైన జగన్నాథ స్వామి వారి దశ అవతార మహెూత్సవం కన్నుల పండుగ సాగుతోంది. విశేష అలం కరణలో భాగంగా మూడవరోజు శుక్రవారం శ్రీ వరాహవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఆలయ అర్చకులు సుదర్శనం సీతారామచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి విశేష అలంకరణ నిర్వహించి, పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. కాగా జగన్నాథ స్వామి రథ యాత్ర ప్రారంభం నుండి మారు రథయాత్ర వరకు స్వామివారు ప్రతిరోజు వివిధ అలం కరణలో పూజలు అందుకోవడం , అలాగే ప్రతిరోజు న ఏదో ఒక సమయంలో వర్షం పడడం స్వామివారి మహిమాన్వితంగా చెప్పుకోవచ్చు. ఈ ఏడాది వేసవిలో సూర్య భగవానుడి తాపంతో అల్లాడిన ప్రజలకు, జగన్నాథ స్వామి వారి అనుగ్రహం వలన ఉత్సవ ప్రారంభం నుండి చిరుజల్లులు పడుతూ చల్లదానాన్ని ఇస్తుండడంతో, జగన్నాథ స్వామి వారి కరుణగా భక్తులు విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత దశాబ్దాల కాలం నుండి ఇక్కడి జగన్నాథ స్వామి వారు రోజుకొక రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. శని వారం నాలుగవ రోజు శ్రీ నరసింహావతారంలో దర్శనం ఇవ్వనున్నారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శనం చేసు కుంటున్నారు.

# వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని నిర్వీర్యం చేశారు : మాజీ మంత్రి కోండ్రు



రాజాం (విజయభాను న్యూస్) : మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో శ్యాంపురం తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నాడు ఓటర్ల వెరిఫికేషన్,చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రచారంపై జూలై మొదటి వారంలో భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథం బస్సు యాత్ర రాజాం టౌన్ 24 వార్డుల వారితో సమావేశం కార్యక్రమం నిర్వహించారు,ఈ విస్తృత స్థాయి సమావేశంలో కోండ్రు మాట్లాడుతూ టీడీపీ మహానాడు వేదికగా జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజలకు భరోసానిస్తూ భవిష్యత్తుకు గ్యారంటీ ఇచ్చారన్నారు,చంద్రబాబు మాని ఫెస్టోతో వైసీపీ ప్రభుత్వం కు కంటిమీద కునుకు లేకుండా పోయిందని అన్నారు. మహిళల కోసం మహాశక్తి18 ఏళ్ల నుంచి 59 ఏళ్లలోపు మహిళలకు నెలకు రూ.1500 ఇంట్లో ఉండే మహిళలు ఎంత మంది ఉంటే అంతమందికీ ఆడబిడ్డనిధి,ఇంట్లో చదువుకొనే పిల్లలు ఎంతమంది ఉన్నా అందరికీ ఒక్కొక్కరికి 15 వేల చొప్పున ప్రోత్సాహకం,దీపం పథకం క్రింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం,మహిళలు జిల్లాలో ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణించినా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇద్దరికంటే ఎక్కువ సంతానం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు అనే నిబంధన తొలగింపు,తాగునీటి కోసం మహిళలు ఎక్కడెక్కడి నుంచో నీరు మోసుకొంటూ తెచ్చుకోవాల్సిన అవసరం లేకుండా ఇంటింటికీ తాగునీటి కొళాయి కనెక్షన్,పేదవారిని జీవితాంతం పేదరికంలోనే ఉంచడం కాకుండా వారిని ధనికులను చేయడానికి పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ తరహాలో ప్రజల భాగస్వామ్యంతో నిర్దిష్ట కార్యక్రమం వంటి విప్లవాత్మక మైన పథకాలు తెచ్చి మహిళలను మహరానులుగా తీర్చి దిద్దేందుకు చంద్రబాబు శ్రీకారం చుట్టి మానిఫెస్టోతో మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చెయ్యడం గర్వించదగ్గ విషయం అన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తూ అక్రమకేసులు దాడులు మహిళలపై నిత్యం ఏదో ఒకచోట దాడులు జరుగుతున్నాయని అన్నారు,రాష్ట్రాన్ని 10 అక్షల కోట్లకు పైగా అప్పులు చేసి సంక్షేమం అమలు చేయడం కాదు సంపద సృష్టించి సంక్షేమాన్ని అమలు చేస్తామని ప్రకటించి పేదల అభ్యున్నతి పట్ల చిత్తశుద్ధిని చాటుకుని బీసీలను ఆదుకుని,ప్రజలకు అండగా నిలిచి, సంక్షేమం అభ్యున్నతి వైపు తీసుకెళ్లే చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని కోండ్రు అన్నారు. జగన్ తీసుకొచ్చిన బీసీ ఫెడరేషన్లు వెనుక బడినవర్గాలకు నాలుగేళ్లు అయినా ఉపయోగం లేకుండా పోయాయన్నారు,కేవలం బీసీ ఫెడరేషన్లు అప్పులు తెచ్చుకోవడానికి వినియోగిస్తున్నారని ఆరోపించారు, నిరు ద్యోగులు రాష్ట్రంలో కోటిన్నర కు పైగా ఉన్నారన్నారు.జగన్మోహన్ రెడ్డి 2 లక్షల 30 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఏమైందని ప్రశ్నించారు, వైసీపీ నాలుగేళ్ళలో ఒక జాబ్ కాలండర్ ను అమలు చేయడంలో కాని, డిఎస్సీ, గ్రూపు 2 నోటిఫికేషన్ ఇవ్వడంపై కాని శ్రద్ధ చూపలేక పోయిందన్నారు,పరిశ్రమలు మౌలిక వసతులు కల్పనలో ప్రభుత్వం వైఫల్యం చెందడం మూలంగా కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి రాలేక ఉన్న పరిశ్రమలు పక్కరాష్ట్రాలకు తరలిపోతున్నాయని విమర్శలు ఘుప్పించారు,నేడు రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటు తున్నాయన్నారు, వంటగ్యాసు పెరిగింది కరెంటు చార్జీలు పెరిగాయి, కరెంటు కోతలు తీవ్రంగా ఉన్నాయన్నారు,జగన్ మోహన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో కేవలం విధ్వంసం తప్ప ఏం లేదన్నారు,సీఎం జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మోసపు హామీలను నమ్మి ప్రజలు అధికారం కట్టబెడితే ప్రజలను నట్టేట ముంచారన్నారు, వ్యవస్థలన్ని నిర్వీర్యం చెయ్యడమే కాకుండా పోలీసులను సీఐడీ ను అడ్డంపెట్టుకొని అక్రమకేసులు దాడులకు చేస్తూ రాష్ట్రాన్ని పాలిస్తున్నారన్నారు. ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబుతోనే మళ్లీ స్వర్ణయుగం అని కోండ్రు మురళీమోహన్ అన్నారు,అనంతరం ఈ కార్యక్రమంలో రాజాం టౌన్ నూతన అధ్యక్షుడిగా నంది. సూర్యప్రకాశ రావును తెదేపా అధిష్టానం ఆదేశాల మేరకు రాజాం నియోజకవర్గం అబ్జర్వర్ సురాడ చంద్రమోహన్ మరియు కోండ్రు నియమించారు, ఈ సమావేశంలో టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.కన్నం నాయుడు,రాజాం టౌన్ కార్యదర్శి సాశపు రమేష్ కుమార్, పొట్టా.చిట్టిబాబు, ఎస్.భవానమ్మా, గురవాన.నారాయణ రావు,బనిశెట్టి.వెంకటరమణ,రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ బీసీ సాధికారిక కమిటీ సభ్యులు జిల్లా కన్వీనర్ ముగడ.శ్రీను,జిటి.నాయుడు, తదితర రాజాం 24 వార్డుల ఇంఛార్జి లు బూత్ ఇంచార్జిలు నాయకుపాల్గొన్నారు.

### హిందీ పరీక్షలకు ఉచిత శిక్షణా తరగతులు

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : దక్షిణ భారత హిందీ ప్రచార సభ ద్వారా సెప్టెంబర్ లో జరిగే పరీక్షలకు సంబంధించి ఉచిత శిక్షణా తరగతులు ప్రతి ఆదివారం మరియు రెండో శనివారం ఇతర సెలవు దినములలో హిందీ ప్రవీణ్ మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కేఎస్ఆర్ కృష్ణారావు ఆ రోజులలో ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు పరిచయ ప్రాథమిక మధ్య రాష్ట్ర భాష ప్రవేశిక విద్యార్థులకు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఆరువరకు రాష్ట్ర భాష విశారద మొదలగు పరిస్థితులకు శిక్షణ ఇవ్వనట్లు ఆయన తెలిపారు.

వివరాలకు 8985897419 8985647419 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

# యుటీఎఫ్ అనంతగిరి మండల కార్యవర్గ సమావేశం



అనంతగిరి విజయభాను న్యూస్ : అనంతగిరి మండల కేంద్రములో గల గిరిజన సంఘ భవనంలో యు టీఎఫ్ కార్యవర్గ సమావేశాన్ని యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి పుడిగి.దేముడులి,పూర్వ సహ అధ్యక్షుడు . శెట్టి. రాంబాబు సీనియర్ నాయకులు వి.వి.ఈశ్వర రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సమావేశంలో చర్చించిన అంశాలు: సంతాప తీర్మానం 2023-24 సభ్యత్వ నమోదు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు చెల్లించుట నిమిత్తం సీపీయస్ రద్దు చేసే వరకు పోరాటం సర్వీస్ రూల్స్ సంబంధించిన అంశాలపై చర్చ మండల విద్యాభివృద్ధి పై విషయాలపై చర్చిం చడం జరిగింది.

ఈ కార్యక్రమంలో...

యుటీఎఫ్ నాయకులు లికమిడి.రఘు, గార.నారాయణ రావు, పరమేశ్వర రావు, దేముడు,సూర్య ప్రకాష్, మల్లేశ్వర రావులి మొదలైన వారు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ



రాజాంలో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు.

రాజాం (విజయబాను న్యూస్) : రాజాం మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం జూలై -1 నుంచి మండలంలో ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమంపై వీడియెకాన్ఫెరెన్స్ నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈకార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. తొమ్మిది రకాల సచివాలయ సేవలు గ్రామాల్లో ప్రజలకు తక్షణమే అందించాలని సూచించారు. గత కొంత కాలంగా ఫెండింగ్ లో ఉన్న వీటిని వలంటీర్లు ద్వారా ఇంటింటికి వెళ్లి పరిశీలించి, మరుసటి రోజు సచివాలయం వద్ద అందిం చాలని వెల్లడించారు. గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి లావేటి రాజగోపాలనాయుడు, వైస్ ఎంపీపీలు యాలాల వెంకటేష్, నక్క వర్సిణిలు, ఎంపీడీఓ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

### పవన్ ద్వారంపూడిపై
# వ్యక్తిగత వ్యాఖ్యలు సరికావు



కాకినాడ (విజయభాను న్యూస్) : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం సరికావని ఇటువంటి వ్యాఖ్యలను చేసి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయ వద్దంటూ శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కాకినాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయం వెనుక న్యాయవాది పితాని శ్రీనివాసరావు స్వగృహ సమీపంలో వారు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శెట్టిబలిజ నాయకులు రాయుడు వెంకటేశ్వరరావు, ఎరిపిల్లి చిన్నా, వాసంశెట్టి త్రిమూర్తులు, వాసంశెట్టి రాజేశ్వరరావులు మాట్లాడారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి కాకినాడ నగరంలో శెట్టిబలిజ సామాజిక వర్గానికి ఎంతో గౌరవాన్ని ఇచ్చారని, ఆయన హయాంలో ముగ్గురికి ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా నియమించడంలో ప్రధాన పాత్ర పోషించా రన్నారు. అలాగే శెట్టిబలిజ కళ్యాణమండపం నిర్మాణానికి కూడా సుమారు రెండు వేల గజాల స్థలం కేటాయించారన్నారు.

పవన్ కేవలం ద్వారంపూడిపై విమర్శలు చేసేందుకే వారాహి యాత్ర చేస్తున్నారని చెప్పారు. ద్వారంపూడి తమ సామాజిక వర్గ నాయకుల అభివృద్ధికి ఎంతగానో పాటు పడ్డారని వారు చెప్పారు. ఆదివారం కాకినాడ సూర్య కళామందిరంలో జరిగే బీసీ ఆత్మగౌరవ సభకు తామంతా దూరంగా ఉంటున్నట్లు వారు చెప్పారు. ఈ సమావేశంలో పలువురు శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

### ఎస్ఓఎస్ లో ఘనంగా
## ఫౌండర్ హెర్మన్ మైనర్ జయంతి వేడుకలు



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : స్థానిక ఎస్ఓఎస్ బాలల గ్రామంలో ఎస్ఓఎస్ ఫౌండర్ హెర్మన్ మైనర్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగాఆంధ్రప్రదేశ్ ఎస్ సి పిసిఆర్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను తన సొంత బిడ్డల వలే అక్కున చేర్చుకోవడ మే కాకుండా వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడంలో ఎస్ఓఎస్ ఎంతో కీలకపాత్ర వహిస్తుందనీ చెప్పారు. ప్రత్యేక అతిధి ఎపి ఎస్ సిపిసిఆర్ సభ్యులు గొండు సీతారాం మాట్లాడుతూ తల్లితండ్రులు లేని పిల్లలను ఇక్కడ అమ్మలు తమ సొంత బిడ్డల వలె చూసుకుంటారనీ తెలిపారు. అనంతరం పదవ తరగతి ఇంటర్మీడియట్ లలో ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో విశాఖ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ఎం.ఆర్.ఎల్ రాధ, జోనల్ డైరెక్టర్ హేమంత్ దాస్ , ఎస్ ఓ ఎస్ డైరెక్టర్ కోన రవీంద్ర, సిబ్బంది దుర్గరాజు జాన్ పీటర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### హరిత యజ్ఞంలో అందరూ భాగస్వాములు కావాలి (మిషన్ గ్రీన్ భీమిలి వెల్ఫేర్ ట్రస్ట్ )

భీమునిపట్నం : విజయభాను న్యూస్ హరిత యజ్ఞం లో అందరూ భాగస్వామ్యం కావాలనీ మిషన్ గ్రీన్ వెల్ఫేర్ ట్రస్ట్ ప్రతినిధులు కోరారు.వేసవి తీవ్రత మిగిలిన చోట్ల ఎక్కువగా ఉన్నా, భీమిలిలో మాత్రం కాస్త చల్లదనం ఉండేది ,కానీ గత మూడు నాలుగు సంవత్సరాలుగా భీమిలిలో కూడా వేడి తీవ్రత పెరుగుతూ వస్తోందనీ అన్నారు. ఈ సంవత్సరం భీమిలి ప్రజలు ప్రచండ వేసవిని, వడ దెబ్బ మరణాలను కూడా చూశారనీ ,ఇది ఒక రకంగా భీమిలి ప్రజలకు హెచ్చరిక లాంటిదని, ఇప్పటికైనా జాగ్రత్త పడకపోతే ముందు ముందు మరింత ఇబ్బంది తప్పదని అన్నారు.

గత సంవత్సరం భీమిలిలో మిషన్ గ్రీన్ భీమిలి వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొండవాలు ప్రాంతాలలో లక్షల విత్తనాలు జల్లడం జరిగిందని, ఈ చెట్లు పెరిగితే వేడి తీవ్రత కొంతవరకూ తగ్గే అవకాశముందని చెప్పారు. ఇది ఒక రోజులోనో, ఒక సంవత్సరం లోనో అయ్యేది కాదని, క్రమం తప్పకుండా విత్తనం నాటిన దగ్గరనుంచీ పెరిగేవరకూ శ్రద్ధ తీసుకుంటేనే ఫలితం ఉంటుందని అన్నారు. అలాగే ఈ సంవత్సరం కూడా మిషన్ గ్రీన్ భీమిలి ఆధ్వర్యంలో కొండవాలు ప్రాంతాలతో పాటు ఊరిలో ఉన్న ఖాళీ ప్రదేశాల్లో, అలాగే వీధుల్లో కూడా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించామని చెప్పారు. దీని కోసం ప్రతీ వీధి నుంచి కనీసం ఇద్దరు వ్యక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విత్తనాలు, మొక్కలతో పాటు దాని రక్షణ కోసం ట్రీ గార్డ్ కూడా మిషన్ గ్రీన్ భీమిలి వెల్ఫేర్ ట్రస్ట్ అందజేస్తుందని చెప్పారు.

## టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీసీ సెల్ అధ్యక్షులు మన్యాల శ్రీనివాస్



విశాఖపట్నం, విజయభాను న్యూస్ : ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి టీటీడీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించి నాలుగు సంవత్స రాలు పూర్తి చేసుకున్న సంద ర్భంగా శుభాకాంక్షలు తెలియ జేసిన, విశాఖ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు లిమన్యాల శ్రీనివాస్. ఆయన చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన చేసిన సంస్కరణలు, ప్రణాళికలు టీటీడీ లో ఎన్నో కార్యక్రమాలు చేపట్టి దేశావ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లో టీటీడి ఆధ్వర్యంలో కొన్ని వేల దేవాలయాలు నిర్మాణాలు చేపట్టి భక్తులకు మరింత శ్రీవారి దర్శనం అందుబాటులోకి తీసుకురావడం లో ఆయన కీలక పాత్ర పోషించారని మరియు అంతే కాకుండా శ్రీవారి దర్శనం ఇంతకుముందు కంటే సౌలభ్యంగా దర్శనాలు, విఐపి బ్రేక్ దర్శనాల్లో మార్పులు, నిజంగా గౌ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో వైవీ సుబ్బారెడ్డి సారథ్యంలో సామాన్య భక్తులకు పెద్ద పీట వేశారని గుర్తు చేసారు... భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు

## రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి దృష్టికి నియోజకవర్గ సమస్యలను తీసుకువెళ్లిన ఎంపీపీ శెట్టి నీలవేణి



అనంతగిరి విజయభాను న్యూస్ : అనంతగిరి, అరకు లోయ నియోజకవర్గంలో వ్యవ స్థాపర మైనటు వంటి సమస్యలను వైఎస్ఆర్సిపి అన్ని విభాగాల ఇంచార్జ్ రాజ్యసభ సభ్యులు గౌరవ నీయులు ప్రవిజయసాయిరెడ్డి దృష్టికి అనంతగిరి ఎంపీపీ లిశెట్టి నీలవేణిలి తీసుకొని వెళ్లారు. తాడేపల్లి వైఎస్సా ర్సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం సాయం త్రం జరిగిన పంచాయతీరాజ్ విభాగ సమావేశంలో పాల్గొన్న ఆమె పార్టీలో నెలకొన్న సమస్య లను ఆయన దృష్టికి తెచ్చారు,. ప్రజల సంక్షేమాన్ని చూస్తున్న వైఎస్ఆర్సీపి ప్రభుత్వాన్ని మరల నిలబెట్టుకునేందుకు గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కార్యకర్తలు మరింత బాధ్యతగా పనిచేయాల్సిన సమయం ఆసన్న మైందని ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి ఆమెకు సూచించారు మరో ఎనిమిది నెలల్లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో వివిధ జిల్లాలకు చెందిన పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షులు తోపాటు ఎంపీపీ సంఘం ఎస్టి విభాగ రాష్ట్ర అధ్యక్షురాలు శెట్టి నీలవేణి పాల్గొని ఆమె గలం వినిపించారు.



## మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ



కాకినాడ, విజయభాను న్యూస్ : లయన్స్ పూర్వపు గవర్నర్ డాక్టర్ బాదం బాలకృష్ణ తన సొంత నిధులతో మహిళల స్వయం కృషితో ఎదగాలనే ఉద్దేశంతో ఆయన లయన్స్ క్లబ్ ద్వారా ఎంపిక చేసిన 11మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. లైన్స్ హాలులో శుక్రవారం అర్హులైన వారి కుటుంబ సభ్యుల మధ్య బాలకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ మహిళా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి వెంకటరమణ, దంగేటి సతీష్, జివిఎల్ జగన్నాథ్ రావు, దంగేటి భారతి, డి బాల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి



గాజువాక (విజయభాను న్యూస్ ): దువ్వాడ పోలీస్టేషన్ పరిధి కూర్మన్న పాలెం ఆర్టీసీ డిపో సమీపంలో శు క్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ డిపో సమీపంలో ఎదురెదురుగా వస్తున్న బొలెరో వాహనం, లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బొలెరోలో వెళుతున్న సునీల్ గిరి, సాంగ్ వాజ్ అనే ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మహ్మద్ రాజు ఖాన్, నజీరుద్దీన్, ప్రమోద్ పాండే తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యే పాల్గుణ కు జిఓ నెంబర్ 3కు చట్ట భద్రత కల్పించాలని గిరిజన సంఘం వినతి పత్రం అందజేత



అరకులోయ (విజయభాను న్యూస్) మండల కేంద్రం లో గల ఎమ్మెల్యే కార్యాలయం లో గిరిజన సంఘం నాయకులు జీవో నెంబర్..3 నిబంధన ప్రకారం పాడేరు ఏజెన్సీ ప్రభుత్వ ఉపాధ్యాయులు బదిలీ ప్రక్రియను మొదలుపెట్టాలి జీవో నెంబర్.3 చట్టబద్ధత కల్పించి మైదాన ప్రాంత గిరిజనేతర ఉపాధ్యాయులుఏజెన్సీ లో బదిలీలను వెంటనే రద్దు చేయాలి ఆదివాసి గిరిజన సంఘం.వినతి పత్రం అందజేశారు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలో జీవో నెంబర్.3 సుప్రీంకోర్టు పిటిషన్ నడుస్తుండగా పాడేరు ఏజెన్సీ మైదాన ప్రాంతానికి చెందిన గిరిజనేతల సెకండరి గ్రేడ్ ఉపాధ్యాయ యులకు ఎగ్జిట్ 400 మందిని వివిధ ప్రభుత్వ ఫఠశాలలో కొత్తగా బదిలీ చేశారు. గిరిజ నేతరలఉద్యోగులను గిరిజన ప్రాంతానికి తరలించడం గిరిజన హక్కుల తీవ్ర భంగం కలిగిస్తుంది. జీవో నెంబర్. 3 సుప్రీంకోర్టులో పిటిషన్ నడుస్తున్న సమయం లోగిరిజనేతరుకు బదిలీ అవకాశం కల్పించడానికి ఆదివాసి గిరిజన సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.

గిరిజన ప్రాంతంలో మైదాన ప్రాంతంలో నుండి బదిలీ తక్షణమే రద్దు చేయాలని జీవో నెంబరు.3 చట్టబద్ధత కల్పించాలని జీవో నెంబర్ 3 నిబంధనల ప్రకారం పాడేరు ఏజెన్సీలో ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియ మొదలు పెట్టాలని ఆదివాసి గిరిజన సంఘం కోరుతున్నదనరు టీఎస్ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం కనీసం పరిగణలోకి తీసుకోవడం లేదు ఆదివాసి చట్టాలు హక్కులు తుంగల తొక్కలనే దురుద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందనరు రాష్ట్ర ప్రభుత్వ విధానం వల్లే ఏజెన్సీ ప్రాంతంలో 400 మంది ఎగ్జిట్ ఉపాధ్యాయ లు ఏజెన్సీ ప్రాంతంలో బదిలీ అయ్యారు గిరిజన ప్రాంతంలో ఉన్నటువంటి ఉపాధి అవకాశాలు భవిష్యత్తులో లేకుండా చేయడానికి పద్ధతి ప్రకారంగా ఇటువంటి నిర్ణయం తీసుకుందానరు ఈ కార్యక్రమం లో

ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి పి రామన్న ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు జి బుజ్జి బాబు మండల ఉపాధ్యక్షులు కె రామారావు ఆదివాసిగిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి సత్యనారాయణ ఆదివాసిగిరిజన సంఘం మండల నాయకులు టీ జోషి సిఐటియు మండల నాయకులు కె మగన్న టి హరి ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కల్పనే ధ్యేయంగా సింగిల్ మేజర్ సబ్జెక్ట్ నాలుగేళ్ల డిగ్రీ విధానం





ములగాడ (విజయభాను న్యూస్ ): డిగ్రీలో చేరే విద్యార్థి - నాలుగేళ్ల తర్వాత ఉద్యోగంతో బయటకు వెళ్లాలనే ధ్యేయంతో ప్రవేశపెట్టిందే సింగిల్ మేజర్ సబ్జెక్టు నాలుగేళ్ల డిగ్రీ విధానమని సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన అవగాహన సదస్సులో నాలుగేళ్ల డిగ్రీ విద్యా విధానంపై జరిగిన అవగాహన సదస్సులో ఆమె ప్రారంభోపన్యాసం చేస్తూ- విద్యార్థికి సంపూర్ణ స్వేచ్ఛను అందించే విధంగా ఈ విధానం ఉందని అన్నారు. విద్యార్థి తనకు ఇష్టమైన సబ్జెక్టునే మేజర్ సబ్జెక్టుగా చదవడం వల్ల అతనిలో సృజనాత్మక శక్తి పెరిగి, అద్భుతాలు సృష్టిస్తాడని అన్నారు. సదస్సులో ముఖ్య వక్తగా ప్రసంగించిన జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి, రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు అయిన వై.అనసూయా దేవి మాట్లాడుతూ- ప్రస్తుతం ఉన్నత విద్యలో ఉన్న లోపాలను సరిదిద్దుతూ, నూతన విద్యా విధానం అమల్లోకి వచ్చిందని, దీని ప్రకారం నాలుగేళ్లలో విద్యార్థి మొత్తం మేజర్ సబ్జెక్టుకు సంబంధించి 21 పేపర్లు చదువుతాడని, ఆరు మైనర్ సబ్జెక్టు పేపర్లు చదువుతాడని అన్నారు. వీటితోపాటు భాషా శాస్త్రాలు, నైపుణ్యాభివృద్ధి సబ్జెక్టులు, అంతర్విభాగీయ సబ్జెక్టులు, ఇంటర్న్ షిప్పులు, విలువల ఆధారంగా ప్రవేశపెట్టబడిన పర్యావరణ విద్య వంటి విషయాలను చదువుతాడని అన్నారు. వీటివల్ల విద్యార్థి అవగాహన శక్తి పెరిగి, పోటీ పరీక్షలలో విజయం సాధిస్తాడని అన్నారు. అంతేకాక బోధన, పరిశోధన రంగాల్లో రాణిస్తాడని, ఔత్సాహిక పారిశ్రామికవేత్తగా ఎదుగుతాడని అన్నారు. సంపద సృష్టికి ఈ నూతన విద్యా విధానం ఎంతో అవసరం అని అన్నారు. సదస్సులో వలీషా, ప్రియ, జయశ్రీ తదితరులు ప్రసంగించారు. ఈ సమావేశంలో సిస్టర్ జయశీల, సిస్టర్ జానీస్, లలిత, అధ్యాపకులు,పెద్ద సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చిన్న పిల్లల్లో క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు




భీమునిపట్నం : విజయభాను న్యూస్ : చిన్నపిల్లలో క్షయ వ్యాధి లక్షణాలు ముందుగా గుర్తించాలని సిహెచ్ సి సూపరిండెంట్ డాక్టర్ ఫణి కుమార్ అన్నారు శుక్రవారం స్థానిక సి హెచ్ సి సెంటర్ లో ఫైండ్ సంస్థ చేపట్టిన టిఫా ప్రాజెక్టులో భాగంగా క్షయ వ్యాధి పై అవగాహన సదస్సు నిర్వహించారు. చిన్నపిల్లల వైద్యురాలైన డాక్టర్ పూర్ణిమ మాట్లాడుతూ 0 నుంచి 14 సంవత్సరాల లోపు ఉన్న పిల్లల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. ముఖ్యంగా రెండు వారాల మించి దగ్గు ఉన్నవారిని సాయంకాల సమయంలో జ్వరం రావడం బరువు తగ్గిపోవడం మెడ భాగంలో చిన్న పిక్కలు ఉండడం వాటి లక్షణాలనీ ముందుగానే గుర్తించి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా స్థానిక హాస్పిటల్ లో చేయించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కీర్తి డాక్టర్ ప్రదీప్ మరియు ఫ్రెండ్ ప్రతినిధులు సింహాచలం శ్రీకాంత్ మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రేపు ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం




పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం దీపాంజలి నగర్, వాడి చీపురుపల్లి దగ్గర రేపు కె.వి రామన్ గారి జ్ఞాపకార్థం సింహగిరి హాస్పటల్ గీతాంజలి నగర వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుండి రెండు గంటల వరకు నిర్వహించి ఉన్నామని తెలిపారు.. అలాగే ఉచిత వైద్య పరీక్షలు కూడా నిర్వహిస్తామని అన్నారు.. డాక్టర్ కె.వి.ఎస్ కళ్యాణ్ జనరల్ సర్జన్ సింహగిరి హాస్పిటల్ ఎండి, డాక్టర్ నవ్య మాడబట్ల ఎంబిబిఎస్ ఎండి రేడియేషన్ ఆన్ కాలేజీ హాజరు కాగలరు అన్నారు.. వివరములకు 9912 333400 ఫోన్ నెంబర్ ని సంప్రదిం చాలని కోరారు..

## ఆగస్టు 6వ తేదీన ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : ఆర్యవైశ్య యువజన సంఘం విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో 41వ ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక ఆగస్టు 6వ తేదీన విశాఖపట్నం డాబాగార్డెన్స్ ప్రాంతంలో గల అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కళా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు నల్లూరి నూకరాజు, పూసర్ల సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వధూవరుల పరిచయసభ కి సంబంధించిన గోడపత్రికను ఈరోజు శుక్రవారం సంఘ కార్యకర్తల సమావేశంలో విడుదల చేసిన అనంతరం వధూవనుపరిచయ సభ చైర్మన్ శ్రీ దుర్గా సోమేశ్వరరావు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం (కరోనా విపత్తు సమయంలో మినహాయించి) వధూవరుల పరిచయ సభలు ఏర్పాటు చేసి యువతీ యువకుల పెండ్లి సంబంధములు కుదుర్చుటలో సహాయకారిగా వుండటం ఆనందంగా వుందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న వధూవరుల పరిచయ సభలో భారతదేశంలో ఏ ప్రాంతంలోనైనా నివసిస్తున్న ఆర్యవైశ్యుల కుటుంబాలలో పెళ్లి కావలసిన యువతీ యువకుల వివరాలను విశాఖపట్నం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద గల సంఘ భవనం "వాసవి భవన్" లో ముందుగా నామమాత్రపు రుసుము చెల్లించి నమోదు చేసుకోవలసి ఉంటుందన్నారు. సుదూర ప్రాంతాల వారు avysvskp@gmail ద్వారా కూడా నమోదు చేసుకోడానికి అవకాశం ఉందన్నారు. ఈ సంవత్సరం సుమారు 300 మంది యువతీ యువకులు తమ తల్లిదండ్రులతో పాటు కార్యక్రమానికి విచ్చేసి తమ జీవిత భాగస్వామిని ఎంచుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# ఇద్దరిలో ఎవరు?


అనుపమ | కీర్తి సురేశ్

నాగచైతన్య కథానాయకుడిగా చందు మొండేటి దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందనుంది. జీఏ2 పతాకంపై తెరకెక్కనున్న ఈ సినిమా పూర్వ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. కథానాయిక ఎంపికపై కూడా కసరత్తులు జరుగుతున్నాయి. కీర్తిసురేశ్, అనుపమ పరమేశ్వరన్ పేర్లు పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. కీర్తిసురేశ్‌తో కలిసి నాగచైతన్య ఇప్పటివరకు ఒక్క సినిమా కూడా చేయలేదు. అనుపమతో మాత్రం ఆయన పలు మార్లు జోడీ కట్టారు. మరి ఈ ఇద్దరు కథానాయికల్లో అవకాశం ఎవరికి దక్కుతుందో చూడాలి.

# నేడు భోళా శంకర్ టీజర్ విడుదల




మెగాస్టార్ చిరంజీవి హీరోగా తమన్నా కథనాయికగా తెరకెక్కుతున్న చిత్రం భోళా శంకర్. ఈ మూవీని మెహర్ రమేశ్ దర్శకత్వం వహిస్తున్నారు. కాగా ఈ చిత్రంలో కీర్తి సురేశ్ మెగాస్టార్ చెల్లెలి పాత్ర పోషిస్తోంది. తాజాగా ఈ మూవీ నుంచి అప్‌డేట్‌ను చిత్ర బృందం ప్రకటించింది. ఈ మూవీ టీజర్‌ను జూన్ 24న విడుదల చేస్తున్నట్లు తెలిపింది. ఏకే ఎంటర్టయిన్ మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మెగా ఎంటర్టయినర్ మూవీ ఆగస్టు 11న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# అందుకే రామ్ చరణ్‌ను 'బాపూజీ' అని పిలుస్తాం: నిహారిక



రామ్ చరణ్– ఉపాసన దంపతులకు ఇటీవల పండంటి ఆడపిల్ల పుట్టిన సంగతి తెలిసిందే. తన రాకతో మెగా కుటుంబంలోనే కాదు.. మెగా అభిమానుల్లోనూ ఆనందం వెల్లివిరిసింది. ఇక ఆ మెగా ప్రిన్సెస్‌కు వెల్‌కమ్ చెబుతూ సోషల్‌మీడియాలో లక్షల మంది పోస్టులు పెట్టారు. తాజాగా నిహారిక ఓ ఇంటర్వ్యూలో పాప గురించి మాట్లాడింది."గతేడాది రామ్ చరణ అన్న తండ్రి కానున్నాడని వార్త తెలిసినప్పటి నుంచి మా కుటుంబమంతా ఎంతో సంతోషంగా ఉంది. తన రాకతో రామ్ చరణ్ ఫ్యామిలీ పరిపూర్ణమైంది. మెగా కజిన్స్ అందరినీ చరణ్ అన్న చాలా జాగ్రత్తగా చూసుకుంటాడు. అందుకే తనని మేము బాపూజీ అని పిలుస్తాం. అతడు ప్రతి వారిపై ప్రేమను చూపుతాడు. ఇక ఉపాసన వదిన ఓ శక్తిమంతమైన మహిళ. వీళ్లిద్దరి సంరక్షణలో ఆ పాప కచ్చితంగా గొప్పగా ఎదిగి ఉన్నత స్థాయికి వెళ్తుంది" అంటూ తన ఆనందాన్ని తెలిపింది. ఇక పాప పుట్టిన కొద్దిసేపటికే చిరంజీవి కూడా తన ఆనందాన్ని తెలుపుతూ ట్వీట్ చేశారు. తన రాక కోట్ల మందిలో ఆనందం నింపిందని అన్నారు. మరోవైపు జూన్20న మెగా ప్రిన్సెస్ పుట్టినప్పటి నుంచి తన పేరుతో రకరకాల ఫొటోస్ వైరలవుతున్నాయి.

ఈ నేపథ్యంలో మెగా ఫ్యామిలీ అవేవి పాప ఫొటోలు కాదని స్పష్టం చేసింది. ప్రస్తుతం నెటిజన్లంతా తన ఒరిజినల్ ఫొటో కోసం ఎదురుచూస్తున్నారు.

# తొలిషెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న సుడిగాలి సుధీర్ G.O.A.T



ముఖ హాస్యనటుడు సుడిగాలి సుధీర్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం G.O.A.T (అనేది ఉపశీర్షిక. దివ్యభారతి నాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి పాగల్ ఫేమ్ నరేష్ కుప్పిలి దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ పతాకంపై చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో ఈ చిత్రం తొలిషెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ.. ఇటీవల విడుదల చేసిన టైటిల్ ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది. రీసెంట్‌గా హైదరాబాద్‌లో తొలిషెడ్యూల్‌ను పూర్తిచేశాం. ఈ షెడ్యూల్‌లో సుధీర్, హీరోయిన్ దివ్యభారతిలపై కొన్ని కీలక సన్నివేశాలతో పాటు యాక్షన్ ఎపిసోడ్స్‌ను చిత్రీకరించాం. ఖర్చు విషయంలో ఎక్కడా రాజీపడుకుండా చాలా రిచ్‌గా చిత్రాన్ని తెరకెక్కిసున్నాం. టెక్నికల్‌గా కూడా చిత్రం చాలా ఉన్నతస్థాయిలో వుంటుంది. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈ చిత్రం మైల్‌స్టోన్‌గా నిలుస్తుంది అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: లియోన్ జేమ్స్, డీఓపీ: బాలాజీ సుబ్రమణ్యం, ఎడిటర్: కె.విజయవర్ధన్, ఆర్ట్: రాజీవ్ నాయర్, రచయిత: ఫణికష్ణ సిరికి, పీఆర్‌ఓ: ఏలూరు శ్రీను, మడూరి మధు

# రివ్యూ: మను చరిత్ర



**చిత్రం :** మను చరిత్రబీ నటీనటులు: శివ కందుకూరి, మేఘా ఆకాష్, ప్రియా వడ్లమాని, ప్రగతి శ్రీవాత్సవ్, సుహాస్, డాలీ ధనంజయ్, శ్రీకాంత్ అయ్యంగార్, మధునందన్, రఘు, దేవీ ప్రసాద్, ప్రమోదిని, సంజయ్ స్వరూప్, హర్షిత, గరిమ, లజ్జా శివ, కరణ్, గడ్డం శివ తదితరులుబీ సంగీతం: గోపీ సుందర్‌బీ సినిమాటోగ్రఫీ: రాహుల్ శ్రీవాత్సవ్‌బీ ఆర్ట్: ఉపేందర్ రెడ్డిబీ ఎడిటింగ్: ప్రవీణ్ పూడిబీ పాటలు: చంద్రబోస్, సిరా శ్రీ, కెకెబీ నృత్యాలు: భాను, చంద్ర కిరణ్‌బీ ఫైట్స్: 'రియల్' సతీష్, నందుబీ నిర్మాతలు: ఎన్ శ్రీనివాస రెడ్డిబీ రచన %ట% దర్శకత్వం: భరత్ పెదగానిబీ సంస్థ: ప్రొద్దుటూరు టాకీస్‌బీ విడుదల: 23-06-2023

'చూసీ చూడంగానే', 'గమనం' తదితర చిత్రాలతో తన కథల ఎంపిక బాగుందనే అభిప్రాయం కలిగించిన యువ కథానాయకుడు శివ కందుకూరి. నిర్మాత రాజ్ కందుకూరి తనయుడైన ఈయన నటించిన మూడో చిత్రమే... 'మను చరిత్ర' (%మీఖఅబ ఎష్ట్రుతీఙతీఖ తీవజఅవష%). ప్రేమకథలతో రూపొందిన ఈ సినిమా ప్రచార చిత్రాలు ప్రేక్షకుల్ని బాగానే ఆకర్షించాయి. మరి సినిమా ఎలా ఉంది? శివ ఇందులో ఎలా నటించారు?

**కథేంటంటే:** మను దుర్గరాజు (శివ కందుకూరి) ఎప్పుడూ టాప్‌లో ఉండే ఓ స్టూడెంట్. ఊరు వరంగల్. స్నేహితుడు నందు (సుహాస్) అంటే ప్రాణం. కాలికట్ ఎన్.ఐ.టిలో చదవాల్సిన ఈ కుర్రాడి జీవితం అనూహ్యంగా మలుపు తిరుగుతుంది. మద్యానికి బానిసై కనిపించిన అమ్మాయి ఐ లవ్ యూ అని చెబుతుంటాడు. శ్రావ్య, ఆయేషా, స్టెల్లా, జాను... ఇలా చాలా మంది అమ్మాయిలకి దగ్గరవుతాడు. ఎంత తొందరగా దగ్గరవుతాడో అంతే వేగంగా బ్రేకప్ చెప్పేస్తుంటాడు. అందుకు కారణం జెన్నీ (మేఘ ఆకాష్). ఇంతకీ మనుకీ, జెన్నీకి మధ్య ఉన్న సంబంధమేమిటి? ఆమె వల్ల మను జీవితంలో చోటు చేసుకున్న సంఘటనలు ఎలాంటివి? అతని జీవితాన్ని ప్రభావితం చేసిన రౌడీ రుద్ర (డాలీ ధనుంజయ్) కథేమిటనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

ఎలా ఉందంటే: వరంగల్ నేపథ్యంలో సాగే ఓ ప్రేమకథా చిత్రమిది. ఓ కుర్రాడి ప్రేమ ప్రయాణానికి రౌడీ గ్యాంగ్ ఆధిపత్య పోరుని కూడా ముడిపెడుతూ రూపొందించారు. ఆరంభ సన్నివేశాలు ఆసక్తిని రేకెత్తిస్తూ ప్రేక్షకుడిని కథలోకి తీసుకెళతాయి. గాఢతతో కూడిన కథానాయకుడి క్యారెక్టరైజేషన్ కూడా ఆకట్టుకుంటుంది. కానీ, సినిమా సాగుతున్నకొద్దీ కథ, కథనాల గమ్యం అర్థం కాక ఓ రకమైన గందరగోళం ఏర్పడుతుంది. కథానాయకుడు అమ్మాయిలకి దగ్గరవ్వడం, ఆ వెంటనే అర్థం లేని కారణాలతో బ్రేకప్ అంటూ విడిపోయే సన్నివేశాల్లో ఏమాత్రం పరిణతి కనిపించదు. (%మీఖఅబ ఎష్ట్రుతీఙతీఖ తీవజఅవష%) కథానాయకుడి ఫ్లాష్ బ్యాక్ మొదలయ్యాక కాస్త కథ కుదుట పడినట్టు అనిపిస్తుంది. మను, జెన్నీ మధ్య సన్నివేశాలు పర్వాలేదనిపిస్తాయి. ఈ కథని ప్రేమ నేపథ్యంలోనే కాకుండా... రౌడీ గ్యాంగ్‌తోనూ ముడిపెట్టడంతో సినిమా రెంటికి చెడ్డ రేవడిలా మారింది. ప్రేమ, స్నేహం, నమ్మకం వంటి అంశాల్ని స్పృశించినా... కథలో ఎన్ని పార్శ్వాలతో ఎన్ని మలుపులు తిప్పినా అవసరమైన భావోద్వేగాలు మాత్రం పండలేదు. ఎన్.ఐ.టిలో చదువుకోవల్సిన ఓ సున్నితమైన కుర్రాడు తన స్నేహితుడికి చిన్న గాయమైందని తెలియగానే ఉగ్రరూపం ప్రదర్శిస్తూ ఊళ్లో రణరంగం సృష్టించడం వంటి సన్నివేశాల్లో ఏమాత్రం ఔచిత్యం కనిపించదు.'అర్జున్‌రెడ్డి'ని పోలిన ఈ క్యారెక్టరైజేషన్‌లో లుక్స్ వరకు పర్వాలేదు కానీ, కథానాయకుడి పాత్ర నడుచుకునే తీరులో మాత్రం చాలా లోపాలు కనిపిస్తాయి. ద్వితీయార్ధంలో మను – జాను మధ్య కొన్ని సన్నివేశాలు మెప్పిస్తాయంతే.

ఎవరెలా చేశారంటే: కథానాయకుడు శివ కందుకూరి పాత్రకి తగ్గ లుక్‌లో కనిపించాడు. అతని నటన కూడా బాగుంది. ప్రేమ సన్నివేశాల్లోనూ... మాస్ అవతారంలోనూ ఆయన మెప్పిస్తాడు. జెన్నీ పాత్రలో మేఘ ఆకాష్ అందంగా కనిపించింది. నటించేందుకు పెద్దగా ఆస్కారం లేదు. ప్రియ వడ్లమాని, ప్రగతి శ్రీవాస్తవ్, గరిమ తదితరులు పాత్రల పరిధి మేరకు నటించారు. డాలీ ధనుంజయ్ ప్రథమార్ధంలో శక్తిమంతంగా కనిపించినా, ఆయన పాత్ర ద్వితీయార్ధంలో తేలిపోయింది. సుహాస్, శ్రీకాంత్ అయ్యంగార్, మధు నందన్ తదితర నటులున్నా పాత్రల్లో బలం లేకపోవడంతో పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. యువ కథానాయకుడు రాజ్‌తరుణ్, గీత రచయిత చంద్రబోస్ చిన్న అతిథి పాత్రల్లో మెరుస్తారు. సాంకేతిక విభాగాల్లో సినిమాటోగ్రఫీ, సంగీతం విభాగాలకి మంచి మార్కులు పడతాయి. పాటలు, చిత్రీకరణ బాగుంది. దర్శకుడు భరత్ కొన్ని సన్నివేశాలపైనే పట్టుని ప్రదర్శించారు. కథ,కథనాల పరంగా ఆయన చేసిన కసరత్తులు చాలలేదు. నిర్మాణంలో లోటు ఏమీ లేదు.

# 'కాంతార' ప్రీక్వెల్ కోసం ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్న రిషబ్ శెట్టి..



గతేడాది సంచలనం సృష్టించిన సినిమాల్లో 'కాంతార' ఒకటి. చిన్న సినిమాగా విడుదలై అంచనాలకు మించి విజయాన్ని సాధించింది. కోట్లు వసూలు చేసి నిర్మాతలకు లాభాల పంట పండించింది. ఇక ఈ సినిమా రెండో భాగం వస్తోన్న విషయం తెలిసిందే. రెండో భాగం సీక్వెల్ కాదని.. గతంలో వచ్చిన సినిమాకు ప్రీక్వెల్ అని స్పష్టం చేశారు. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరలవుతోంది.

ఈ సినిమా షూటింగ్ ఆగస్టు 27 నుంచి మొదలుకానుందని సమాచారం. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయి. మొదటి భాగాన్ని తక్కువ బడ్జెట్‌తో నిర్మించినా.. రెండో దాన్ని మాత్రం భారీ బడ్జెట్‌తో తెరకెక్కించనున్నారు. అలాగే ఇందులో భూతకోల నేపథ్యాన్ని మరింత చూపనున్నారుట. దాని కోసం లోతుగా పరిశీలిస్తున్నారు. అలాగే రిషబ్ శెట్టి ఈ సినిమా కోసం గుర్రపు స్వారీలో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారని టాక్ వినిపిస్తోంది. ఇక వచ్చే ఏడాదిలో దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావలని మేకర్స్ భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ ప్రకటనతో ప్రేక్షకుల్లో అంచనాలు పెరిగాయి. ఇక గతంలో రిషబ్ ఓ ఇంటర్వ్యూలో 'కాంతార 2' గురించి మాట్లాడుతూ.. తొలి భాగం కథ ఎక్కడైతే ప్రారంభమైందో.. దానికి ముందు జరిగిన సంఘటనలను కాంతార ప్రీక్వెల్‌లో చూపనున్నట్లు చెప్పారు. అలాగే పంజుర్లికి సంబంధించిన సన్నివేశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.

# జాన్వీ కపూర్- వరుణ్ ధావన్‌ల 'బవాల్'.. ఆ విషయంలో ఫస్ట్ ఇండియన్ ఫిల్మ్‌గా...



వరుణ్ ధావన్ జాన్వీ కపూర్ జంటగా నటించిన సినిమా.. 'బవాల్' దర్శకుడు నితేశ్ తివారీ తెరకెక్కించిన ఈ సినిమా జులైలో నేరుగా ఓటీటీ 'అమెజాన్ ప్రైమ్ వీడియో' లో స్ట్రీమింగ్ కానుంది. అంతకంటే ముందు పారిస్‌లోని ఈఫిల్ టవర్ పై ఈ చిత్రాన్ని ప్రదర్శించబోతున్నట్టుగా సినీ వర్గాలు తెలిపినట్టు బాలీవుడ్ మీడియాలో వార్తలొస్తున్నాయి. "జులై రెండో/మూడో వారంలో ప్రీమియర్ వేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఈఫిల్ టవర్‌పై సందడి చేయనున్న తొలి భారతీయ చిత్రంగా 'బవాల్' రికార్డుకెక్కనుంది. చిత్ర బృందంతో పాటు సినీ ప్రియులు, ఫ్రెంచ్ ప్రతినిధులు ఈ ప్రీమియర్‌కి హాజరు కానున్నారు. ఈ సినిమా చిత్రీకరణ అధిక భాగం పారిస్‌లోనే జరిగింది. కథలో అదొక భాగం" అని హిందీ మీడియా రాసింది.

# క్రికెట్ ఫ్రాంచైజీని కొనుగోలు చేసిన సంజయ్ దత్..



జింబాబ్వే ఓ టీ10 లీగ్‌ను నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ లీగ్ పేరు జింబాబ్వే క్రికెట్ 'జిమ్ ఆఫ్రో టీ10'. ఇక జిమ్ ఆఫ్రో టీ10 లీగ్ జూలై 20న ప్రారంభం కానుంది. ఈ లీగ్‌లో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ క్రికెట్ ఫ్రాంచైజీని కొనుగోలు చేశాడు. ఆ ఫ్రాంచైజీ పేరు హరారే హరికేన్స్ ఏరీస్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ సర్ సోహన్ రారుతో కలిసి హరారే ఫ్రాంచైజీని సంజయ్ దత్ సొంతం చేసుకున్నాడు. ఇక ఈ విషయాన్ని సంజయ్ కూడా ధృవీకరించాడు. "భారత్‌లో క్రికెట్ ఒక మతం వంటింది. అదే విధంగా ప్రపంచక్రికెట్‌లో భారత్ ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రపంచంలో ప్రతీ చోట క్రికెట్‌కు మరింత ఆదరణ పెరగాలని నేను ఎప్పుడూ ఆశిస్తాను. జింబాబ్వే కూడా గొప్ప క్రీడా చరిత్రను కలిగిఉంది. అటువంటి జింబాబ్వే క్రికెట్‌లో నేను భాగం కావడం చాలా సంతోషంగా ఉంది. జిమ్ ఆఫ్రో టీ10లో హరారే హరికేన్స్ బాగా రాణిస్తుందని నేను అనుకుంటున్నాను" అని సంజయ్ పేర్కొన్నాడు. ఈ లీగ్‌లో మిగతా జట్లు దర్బన్ క్వాలండర్స్, కేప్‌టౌన్ సాంప్ ఆర్మీ, బులవాయో బ్రేవ్స్, జోబర్గ్ లయన్స్, ఫ్రాంచైజీలు ఉన్నాయి.

# క్వార్టర్స్‌కు ప్రణయ్- తైపీ ఓపెన్



తైపీ సూపర్300 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ సత్తాచాటాడు. పురుషుల సింగిల్స్ ప్రి క్వార్టర్‌ఫైనల్లో టామీ సుగిర్తోను ఓడించి క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకెళ్లాడు. ఏకపక్షంగా సాగిన ప్రిక్వార్టర్స్ మ్యాచ్‌లో ప్రణరు రారు 21-9, 21-17 తేడాతో ఇండోనేషియా ఆటగాడు టామీ సుగిర్తోపై సునాయాసంగా నెగ్గాడు. ఈ మ్యాచ్ కేవలం 36 నిమిషా ల్లోనే ముగిసింది. క్వార్టర్స్‌లో ప్రణరు.. ఐదో ర్యాంకర్ అగస్ నకాలాంగ్‌తో తలపడనున్నాడు. మరో ప్రి క్వార్టర్ ఫైనల్లో పారుపల్లి కశ్యప్ ఓటమిపాలయ్యాడు. ప్రి క్వార్టర్స్‌లో కశ్యప్ 16-21, 17-21తో సు-లీ-యంగ్(తైపీ) చేతిలో వరుససెట్లలో పరాజయాన్ని చవిచూశాడు.

# మత్తు పదార్థాల నివారణకు పటిష్ట చర్యలు

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున**

**డ్రగ్స్ ఫ్రీ అవగాహన ప్రచార పోస్టర్ ఆవిష్కరణ.**




విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** విశాఖపట్నంలో మత్తు పదార్థాలు నివారించడానికి అన్ని వ్యవస్థలు సమిష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున సూచించారు. మత్తు పదార్థాల నివారణలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సమర్థవంతగా కృషి చేస్తుందని, ఇతర డిపార్ట్మెంట్ల సహకారంతో మరిన్ని మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. జూన్ 26న జరిగే డ్రగ్ ఫ్రీ అవేర్నెస్ క్యాంపెయిన్ పోస్టర్ను కలెక్టర్ మల్లికార్జున విడుదల చేశారు. సాయంత్రం సమయంలో దాడులు పెంచడం ద్వారా మత్తు పదార్థాలు వినియోగాన్ని అరికట్టే విధంగా మరింత సమర్థంగా పనిచేయాలని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో విశాఖపట్నం SEB డిప్యూటీ కమిషనర్ బాబ్జి రావు, జాయింట్ డైరెక్టర్ బమ్మిడి శ్రీనివాసరావు, ఏ ఈ స్ బి శ్రీ నాథుడు, వినీషా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# క్రికెటర్ కె.ఎస్ భరత్ కు ఘన సత్కారం



మధురవాడ (విజయభాను న్యూస్) : దీక్ష పట్టుదల ఉంటె అంతర్జాతీయ క్రికెట్ లో రాణించగలమని వర్ధమాన టెస్ట్ క్రికెటర్ కె.ఎస్ భరత్ అన్నారు. శుక్రవారం విడిసిఏ ఆధ్వర్యంలో 6 వ వార్డు పరిధి పిఎం పాలెం లోగల ఏసీఏ - విడిసిఏ క్రికెట్ స్టేడియంలో వర్తమాన ఇంటర్నేషనల్ క్రికెటర్ కె.ఎస్.భరత్ ను ఘనంగా ఏసీఏ - విడిసిఏ ప్రతినిధులు సత్కరించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ వరల్డ్ కప్ ఆడటం అనేది ప్రతిఒక్కరి కళ అని అలాంటిది వరల్డ్ కప్ ఆడటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఏసిఎ - విడిసిఎ సపోర్ట్ లేకుండా నేను ఇంతటి వాడిని అయ్యే వాడిని కాదని అన్నారు. ప్రతి ఆటగాళ్లకు ప్రత్యేకంగా ఆటకు సమయం కేటాయించడం చాలా అవసరం ఆఫ్ ది ఫీల్డ్ లో ప్రతి ఒక్క ప్లేయర్ మంచి స్నేహ భావంతో కలిగి ఉంటాం, కీపింగ్ అనేది నాకు చాలా ఇష్టం, దానిని చాలా ఎంజాయ్ చేసుకుని అడుతాను అని అన్నారు. ఏసీఏ కార్యదర్శి గోపినాధ్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరుపున భరత్ కు సన్మానం చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. ఏసిఎ తరుపున భరత్ లాంటి మరింత మంది ఆటగాళ్లను తయారు చేయడమే లక్ష్యం ఇప్పటివరకు చూసుకుంటే ఏసిఎ కు ఎన్నో విజయాలను దక్కించుకుందని అన్నారు. విడిసిఏ అధ్యక్షుడు విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ విశాఖ నుంచి అంతర్జాతీయ టెస్ట్ మ్యాచ్ కు ప్రాతినిధ్యం వహించిన కే.ఎస్.భరత్ ను సత్కరించుకోవడం చాలా ఆనందంగా ఉందిని ఇప్పటి వరకు ఏసిఎ బి విడిసిఎ నుంచి 16 మంది ఆటగాళ్లు అంతర్జాతీయ స్థాయిలో రాణించారని అలాగే 54 మంది రంజీ ట్రోఫి ఆడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో కోచ్ కృష్ణ రావు, సిఈఓ శివ రెడ్డి, పార్ధసారధి, ఏసిఎ - విడిసిఎ ప్రతినిదులు, ఆఫీస్ బేరార్స్ తదితరులు పాల్గున్నారు.

# అదానీ గంగవరం పోర్టు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



గాజువాక (విజయభాను న్యూస్ ): అదానీ గంగవరం పోర్టు ఓడరేవు ఆవరణలో శుక్రవారం స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరానికి 150 మందికి పైగా పోర్ట్ ఉద్యోగులు రక్తదానం చేశారు.

ఈ సందర్భంగా అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ యాజమాన్యం మాట్లాడుతూ.. ఈ రక్తదాన శిబిరం సి ఎస్ ఆర్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ పొరుగున ఉన్న కమ్యూనిటీలకు చెందిన నిరుపేద ప్రజల కోసం మౌలిక సదుపాయాలు, జీవనోపాధి ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను అభివృద్ధి చేయడంలో మేము సంఘంలోని ప్రజలకు కట్టుబడి ఉన్నామన్నారు. కమ్యూనిటీ డెవలప్మెంట్ ఎంగేజ్మెంట్ అనేది ఒక ప్రధాన దృష్టి అని, ఇది స్థానిక కమ్యూనిటీ యొక్క జీవన నాణ్యతకు ఆరోగ్య సంరక్షణ నిబద్ధతను నిర్ధారించే దిశగా ఒక అడుగు అని తెలిపారు. అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ కూడా భవిష్యత్తులో నైపుణ్యం, ఆరోగ్య సంరక్షణ,మౌలిక సదుపాయాలపై ప్రజలతో సన్నిహితంగా ఉండటానికి ప్రణాళికలు వేస్తోందన్నారు. ఈ గంభీరమైన అవసరంలో తమతో చేరిన ఉద్యోగులు, యాజమాన్యం అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.

# చిరుత దాడి.. చిన్నారి కౌశిక్‌ను పరామర్శించిన వైవీ సుబ్బారెడ్డి



తిరుమల: తిరుమలలో అయిదేళ్ల బాలుడిపై చిరుత దాడి చేసిన ఘటనపై టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్పందించారు. చిరుత దాడిలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు కౌశిక్‌ను శుక్రవారం ఉదయం ఆయన పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం బాలుడు క్షేమంగా ఉన్నాడని తెలిపారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. ఎంత ఖర్చైనా బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. మరో రెండు రోజుల్లో క్షేమంగా ఆసుపత్రి నుంచి డిశ్చార్ అయ్యే అవకాశం ఉందన్నారు. బాలుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పామని అన్నారు. అదే విధంగా తిరుమలలో మళ్ళీ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మెట్ల మార్గంలో జంతవులు తిరిగే చోట ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. నడక మార్గంలో భద్రతను మరింతగా పెంచుతామని తెలిపారు. కాగా తిరుమలలో ఐదేళ్ల బాలుడిపై చిరుత దాడి చేసిన విషయం తెలిసిందే. ఆదోనికి చెందిన భక్తులు అలిపిన నడకమార్గంలో వెళ్తండగా బుధవారం బాలుడిని చిరుత లాక్కెళ్లింది. భక్తులు కేకలు వేయడంతో అటవీ ప్రాంతంలో కొద్ది దూరంలో వదిలేసి వెళ్లింది. చిరుత దాడిలో బాలుడి చెవి వెనక, మెడకు, తలకు గాయాలయ్యాయి. పద్మావతి చిల్డ్రన్ ఆసుపత్రిలో బాలుడు కౌశిక్‌కు చికిత్స అందిస్తున్నారు.

# చిరుధాన్యాల సాగుతో పుష్కలమైన ఆర్థిక ప్రయోజనాలు

- వాటిని పండించే రైతులకు అన్ని విధాలా సహకారం అందించాల్సి ఉంది
- వ్యవసాయ ఉత్పత్తుల ఖర్చులు, ధరల కమిషన్ ఛైర్మన్ విజయ్ పాల్ శర్మ
- విశాఖ వేదికగా సీఏసీపీ దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ సదస్సు
- ఉత్పత్తి వ్యయానికి అనుగుణంగా మద్దతు ధర ఉండాలని కోరిన ఏపీ వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్
- ఏపీలో అమలవుతున్న వ్యవసాయ ఆధారిత పథకాలు, రాష్ట్ర ప్రభుత్వ చర్యలను వివరించిన కమిషనర్




విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** చిరుధాన్యాలను సాగు చేసే రైతులకు బంగారు భవిష్యత్తు ఉందని, పుష్కలమైన ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయని సీఏసీపీ (వ్యవసాయ ఉత్పత్తుల ఖర్చులు, ధరల కమిషనన్) ఛైర్మన్ ప్రొ. విజయ్ పాల్ శర్మ అన్నారు. వాటిని పండించే రైతులకు అన్ని విధాలుగా సహకరించాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. 2024-25 మార్కెటింగ్ సీజన్ రబీ పంటల ధరల విధాన రూపకల్పనలో భాగంగా విశాఖపట్టణం వేదికగా స్థానిక ది పార్కు హోటల్లో వ్యవసాయ ఉత్పత్తుల ఖర్చులు, ధరల కమిషన్ దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ సదస్సు శుక్రవారం జరిగింది. సీఏసీపీ ఛైర్మన్, సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్, కమిషనర్లతో పాటు ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల నుంచి వ్యవసాయ కమిషన్ల ప్రతినిధులు, రాష్ట్ర

స్థాయి అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు సదస్సులో భాగస్వామ్యమయ్యారు. సదస్సులో భాగంగా ముందుగా సీఏసీపీ విధి విధానాలు, నివేదిక రూపకల్పన, ధరల విధానం, వ్యవసాయ రంగ అనుకూల, ప్రతికూల పరిస్థితుల గురించి కమిషన్ ఛైర్మన్, ఇతర సభ్యులు వివరించారు. దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి పరిస్థితులను బేరీజు వేసుకొని, ఆయా రాష్ట్రాల ప్రయోజనాలను, ప్రతినిధుల డిమాండ్లను దృష్టిలో ఉంచుకొని ధరలను నిర్ణయించేందుకు కేంద్రానికి సిఫార్సులు చేస్తామని సీఏసీపీ ఛైర్మన్ ప్రొ. విజయ్ పాల్ శర్మ పేర్కొన్నారు. రైతులు, రైతు సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటామని, స్థానిక మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నివేదిక రూపొందిస్తామని స్పష్టం చేశారు. అయితే సాధారణ పంటలకు బదులు ప్రత్యామ్నాయ పంటల వైపు రైతుల మళ్లేలా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర కృషి చేయాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రధానంగా మిల్లెట్లు పండించే రైతులకు అన్ని విధాలుగా సహకారం అందించాలని సూచించారు. అందుబాటులో ఉన్న పంటకు అనుగుణంగా మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని, నిల్వ సామర్థ్యాలను పెంచుకోవాలని పేర్కొన్నారు. చిరుధాన్యాలకు, పప్పు దినుసులకు రానున్న రోజుల్లో మంచి ఆదరణ ఉంటుందని, దానికి అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. కేవలం రబీ పంటలకే కాకుండా అన్ని సీజన్లలో పండే పంటలకు సరైన మద్దతు ధర లభించేలా తమ వంతు కృషి చేస్తామని, దీనిలో రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఆహార, వాణిజ్య, ఉద్యాన పంటలకు సమ ప్రాధాన్యత ఇస్తూ సాగును ప్రొత్సహించాల్సిన ఆవశ్యకత ఉందని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున, రైతుల తరఫున స్థానిక డిమాండ్లను రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్ ఎం.వి.ఎస్. నాగిరెడ్డి ధరల కమిషన్ దృష్టికి తీసుకెళ్లగా కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని సీఏసీపీ ఛైర్మన్ విజయ్ పాల్ శర్మ పేర్కొన్నారు. సదస్సులో భాగంగా సభ్యులు, వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, రాష్ట్ర స్థాయి అధికారులు అక్కడున్న పరిస్థితులను వివరించారు.

**రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోంది : కమిషనర్**

రైతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ సి. హరికిరణ్ పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను కమిషన్ సభ్యులకు వివరించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు పలు సేవలు అందిస్తున్నామని తెలిపారు. పంట కాలానికి గాను సాగుకు ఉపయోగపడే విధంగా ఏడాదికి రూ.13,500 ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని వెల్లడించారు. ఇందులో కేంద్ర సాయం రూ.6వేలు ఉందని స్పష్టం చేశారు. సకాలంలో పెట్టుబడి సాయం, ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తున్నామని, కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు అందజేస్తున్నామని వివరించారు. 72 లక్షల హెక్టార్లలో వివిధ రకాల పంటలు సాగవుతున్నాయని దానికి అనుగుణంగా సాగు విధానాలు, ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు బీమా వర్తింపజేస్తూ ఆపదకాలంలో ఆదుకుంటున్నామని, విపత్తుల సమయంలో ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని వివరించారు. కేంద్ర విధానాలకు అనుగుణంగా ధరలు కల్పిస్తున్నామని, మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. పశువులకు తక్షణ వైద్యం అందించేలా రాష్ట్ర వ్యాప్తంగా 400 అంబులెన్సులను సమకూర్చామని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలను సకాలంలో సేకరిస్తున్నామని, గిట్టుబాటు కలిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు పండించిన చిరు ధాన్యాల సాగును ప్రోత్సహిస్తూ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు మిల్లెట్లను అందిస్తున్నామని, ఇటీవల కాలంలో రాగి జావను కూడా అందజేశామని గుర్తు చేశారు. వివిధ అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభ్యులకు వివరించారు. సదస్సులో సీఏసీపీ (వ్యవసాయ ఉత్పత్తుల ఖర్చులు, ధరలు) కమిషన్ సభ్యులు డా. నవీన్ ప్రకాశ్ సింగ్, అనుపమ్ మిత్ర, రతన్ లాల్ దగా, ఏపీ రాష్ట్ర వ్యవసాయ మిషన్ సభ్యులు, ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు చెందిన రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, రాష్ట్ర స్థాయి అధికారులు, విశాఖపట్నం జిల్లా వ్యవసాయ అధికారి అప్పలస్వామి, ఉత్తరాంధ్ర జిల్లాల వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షణ భక్తులకు మౌలిక వసతులు కల్పించండి

**జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ**



విశాఖపట్నం : శ్రీ వరహాల లక్ష్మీ నరసింహ స్వామి గిరి ప్రదక్షణ భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన లుంబిని పార్క్, సీతమ్మధార, కైలాసపురం, మురళి నగర్, గోపాలపట్నం, పాత గోశాల, పాలవంచ, అడవివరం, ముడసర్లోవ, హనుమంతువాక, సాగర్ నగర్, తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షణకు వస్తారని, సుమారు 32 కిలోమీటర్ల నడక మార్గాన్ని శుభ్రం చేయాలని, రోడ్డు ప్రక్కన చెత్త కుప్పలు, భవన నిర్మాణ వ్యర్థాలు తొలగించాలని, పూర్తిగా పాడైన రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని, నడిచే మార్గంలో చీకటి లేకుండా విద్యుత్ అలంకరణ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు నడిచే మార్గంలో 100 ప్రాంతాలలోను, కొండపై 10 ప్రాంతాలలో తాగునీరు ఏర్పాటు చేయాలని, ప్రతి చోటా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, మధ్యాహ్నం మజ్జిగ ప్యాకెట్లు పది ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని, అలాగే 13 ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు, 18 ప్రాంతాలలో ప్రధమ చికిత్స కేంద్రాలు, 7 ప్రాంతాలలో 108 వాహనాలను ఉంచాలని, అలాగే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్లు వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, సిఎంఓహెచ్ నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు వినయ్ కుమార్, వేణుగోపాల్, రాజు, కృష్ణారావు, శ్యాంసన్ రాజు, జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, కృష్ణ, మల్లయ్య నాయుడు, కనకమహాలక్ష్మి, కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఏఎంఓహెచ్ లు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com